



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX






ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 277 | గురువారం 02-10-2025 | పేజీలు : 12 | వెల-3




## వైద్యంలో వెయ్యి కోట్లు ఆదా!

ప్రజలకు రూ.716 కోట్ల లబ్ధి: సత్యకుమార్

ప్రభుత్వ కొనుగోళ్ల ఖర్చు 250 కోట్లు తగ్గుదల

2024-25లో 11,250 కోట్ల విలువైన మందులు కొన్న జనం

అందులో రూ.1,350 కోట్లు పన్నుల భారం

ఇప్పుడు 703 కోట్లకు తగ్గుతుందని అంచనా

## మిథున్ రెడ్డి కపట నాటకాలు ఇక సాగవు:



జైలు నుండి విడుదలయ్యాక నిస్సిగ్గుగా మాట్లాడుతున్నాడని విమర్శ

ప్రజల జీవితాలను మద్యం కుంభకోణం దెబ్బతీసిందని మండిపాటు

30 వేల మహిళల తాళిబొట్లు తెగిపోవడం విషాదకరమని వ్యాఖ్య

## జిల్లాకు భారీ వర్ష సూచన





# రాష్ట్ర రాబడి పైపైకి!

కేంద్రం, రాష్ట్రంలో పెరిగిన పన్ను వసూళ్లు


దేశంలో గత ఏడాదికంటే 9.1 శాతం అధికం

రాష్ట్రంలో 4 శాతం మేరకు పెరిగిన ఆదాయం

శ్లాబులు మారితే ఆదాయం తగ్గుతుందన్న మార్కెట్ నిపుణుల వాదన బుట్టదాఖలు

వస్తు, సేవల పన్ను(జీఎస్టీ-2.0) శ్లాబుల మార్పుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం తగ్గుతుందన్న వాదన బుట్టదాఖలైంది. నిత్యావసరాలు సహా.. ఇతర వస్తుల పన్నులు తగ్గడంతో వాటి విక్రయాలు పెరిగాయి. దీంతో సెప్టెంబరు నెల ద్వితీయార్ధంలో దేశవ్యాప్తంగా పన్నుల వసూళ్లు జోరందుకున్నాయి. అయితే, కొన్ని కొన్ని రాష్ట్రాల్లో మాత్రం తగ్గుదల నమోదైంది. గత ఏడాది(2024) సెప్టెంబరులో దేశవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లు రూ.1.73 లక్షల కోట్లుగా నమోదుకాగా.. ఈ ఏడాది అదే నెలలో రూ.1.89 లక్షల కోట్లు వసూలయ్యాయి. అంటే 9.1 శాతం మేర పెరుగుదల కనిపించింది. అదేసమయంలో ఈ ఏడాది ఆగస్టులో వసూలైన రూ.1.86 లక్షల కోట్ల పన్నులతో పోల్చితే సెప్టెంబరు వసూళ్లు 1.5% అధికంగా ఉన్నాయి. దేశంలో జీఎస్టీ-2.0 సంస్కరణలు గత నెల 22 నుంచి అమలులోకి వచ్చాయి. ఫలితంగా 375 నిత్యావసర వస్తువులు సహా వస్తు సేవలు, ఆటోమొబైల్స్, గృహోపకరణాల వస్తువుల ధరలు దిగి వచ్చాయి. ఫలితంగా వాటికి డిమాండ్ పెరిగి విక్రయాలు పుంజుకున్నాయని మార్కెట్ నిపుణులు తెలిపారు.

**నికర జీఎస్టీ కూడా..** గత నెలలో స్థూల జాతీయాదాయం 6.8 శాతం మేరకు పెరిగి రూ.1.36 లక్షల కోట్లకు చేరింది. మరోవైపు దిగుమతుల ద్వారా పన్ను రాబడి కూడా 15.6% వృద్ధి చెంది.. రూ.52,492 కోట్లుగా నమోదైంది. ఇక, జీఎస్టీ రిఫండ్లు కూడా 40.1% మేరకు పెరిగి రూ.28,657 కోట్లుగా నమోదయ్యాయి. నికరంగా జీఎస్టీ వసూలు రూ.1.60 లక్షల కోట్లకు చేరుకుంది.




## పొగాకు ధరలు పతనం



వేలాన్ని పరిశీలిస్తున్న బోర్డు ఈడీ విశ్వశ్రీ

వారంలో కిలోకు రూ.15నుంచి 20తగ్గిన 'గరిష్ఠ' ధరలు

కొండపిలో రైతుల నిరసన.. ఆగిసాగిన వేలం

ఒంగోలు-2లో వేలాన్ని పరిశీలించి ఈడీ విశ్వశ్రీ

పలు సమస్యలను వివరించిన రైతుప్రతినిధులు

కంపెనీల ప్రతినిధులతో బోర్డు అధికారుల భేటీ



## కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి

**రాష్ట్ర ప్రజలకు సీఎం, డిప్యూటీ సీఎం విజయదశమి శుభాకాంక్షలు**

'సకల చరాచర జీవరాశులను సంరక్షించే శక్తి స్వరూపిణి అయిన శ్రీ కనక దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని మనసూర్తిగా కోరుకుంటున్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బుధవారం ఆయన ఎక్స్ వేదికగా తెలుగు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. 'రాక్షస సంహారంతో లోకానికి శాంతి సౌభాగ్యాలు తెచ్చిన ఆ తల్లి చల్లని చూపు రాష్ట్రంపై ఇదే విధంగా కొనసాగాలి. సంక్షేమం, అభివృద్ధితో ఈ మహాయజ్ఞాన్ని కొనసాగించే నైతిక బలాన్ని అందివ్వాలి. ఈ దసరా పండుగ ఇంటింటా వెలుగులు నింపాలి' అని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. కాగా, తెలుగు ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.



# పెన్షన్లలో ఏపీ టాప్

ప్రతి వంద మందిలో 13 మందికి పింఛన్లు: ముఖ్యమంత్రి

లబ్ధిదారుల్లో 59% మంది మహిళలే

సూపర్ సిక్స్.. సూపర్ హిట్ చేశాం

ఆడబిడ్డలు కష్టపడకూడదనే దీపం 1, 2

45 రోజుల్లోనే బస్సుల్లో 10 కోట్ల మంది మహిళల ఉచిత ప్రయాణం

4న 'ఆటో డ్రైవర్ల సేవలో' నిధులు విడుదల

తల్లికి వందనం పథకం కాదు.. పిల్లలపై ప్రభుత్వం పెడుతున్న పెట్టుబడి

15 నెలల్లో 4.7 లక్షల మందికి ఉద్యోగాలు

10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయ్

వీటితో 9 లక్షల ఉద్యోగాలు వస్తాయ్

2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు పూర్తి

ఇకపై ఆకస్మిక తనిఖీలు చేస్తాం

దత్తి సభలో సీఎం చంద్రబాబు ప్రకటన

సామాజిక పెన్షన్ల పంపిణీలో మన రాష్ట్రమే అగ్రస్థానంలో ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. దేశంలో మరే ప్రభుత్వమూ ఈ స్థాయిలో పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. ప్రతి 100 మందిలో 13 మందికి పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల్లో 59 శాతం మంది మహిళలేనని చెప్పారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసిన ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామంలో బుధవారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు అందించిన తర్వాత ప్రజావేదికలో మాట్లాడారు. అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌లో రూ.500 మాత్రమే అందిస్తున్నారన్నారు. మానవత్వంతో ఆలోచించి పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచి

# ఎన్నికల కాలం!

నవంబరు 11 వరకు పరిషత్,పంచాయితీ ఎన్నికలు

డిసెంబరులో మునిసిపల్.. ఆ వెంటనే జీహెచ్‌ఎంసీ ఎన్నికలు

నవంబరులో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక !

బీసీ రిజర్వేషన్లపై 8న కోర్టు విచారణపైనే ఉత్కంఠ

50 శాతం మించొద్దని కోర్టు చెబితే.. కాంగ్రెస్ పార్టీ పరంగా ఇచ్చే యోచన

సంక్రాంతి తర్వాతే 'విస్తరణ'.. నామినేటెడ్ పదవుల భర్తీ

క్షేత్ర స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పదవుల పండుగ



# పెన్షన్లలో ఏపీ టాప్

అందిస్తున్నామని తెలిపారు. ప్రతినెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నానని, ఇందులో భాగంగా ఈ రోజు మీ గ్రామానికి వచ్చానని సీఎం చెప్పడంతో గ్రామస్థులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. ఒక్క పింఛన్ పెంపుతోనే సరిపెట్టలేదని.. సూపర్ సిక్స్ హామీలను అమలుచేసి సూపర్ హిట్ చేశామన్నారు. 'ఆడబిడ్డలు కష్టపడకూడదన్న కోణంలో ఆలోచించి నాడు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇప్పుడు దీపం-2 కింద ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ పథకం కల్పిస్తున్నాం. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించేలా సాహసోపేత నిర?యం తీసుకున్నాం. పథకం ప్రారంభించిన 45 రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు' అని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని నాడు డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చామని.. వాటికి మరింత చేయూతనందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈనెల 4న 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం కింద ఒక్కొక్కరికి రూ.15 వేలు జమ చేస్తామన్నారు. విజయనగరం జిల్లా పేదరికంలో ఉందని.. దాన్ని మార్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. వ్యవసాయం ప్రధాన ఆధారం కావడంతో ఆ రంగంలో మౌలిక వసతుల కల్పన, సాగునీటిపై ద ృష్టిపెడతామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు అందిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఏడాదిలోనే మెగా డీఎస్సీని పూర్తిచేసి 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. యువతకు అండగా ఉండి ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదేనన్నారు. అధికారంలోకి వచ్చిన ఈ 15 నెలల కాలంలో 4,71,574 మందికి ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని.. 9 లక్షల ఉద్యోగాలు వస్తాయని ప్రకటించారు. సీఎం ఇంకా ఏం చెప్పారంటే..

**ప్రతి కుటుంబానికి 25 లక్షల ఆరోగ్య బీమా** ప్రజల అరోగ్య సంరక్షణ బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రస్తుతం 2.50 లక్షల ఆరోగ్య బీమా అందజేస్తున్నాం. రానున్న రోజుల్లో కుటుంబానికి రూ.25 లక్షల బీమా ఇస్తాం. 2029నాటికి అందరికీ ఇళ్లు కట్టించి అందజేస్తాం. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలిస్తాం. జీఎసటీ వల్ల రాష్ట్రానికి రూ.8 వేల కోట్ల ఆదాయం తగ్గింది. అయినా భయపడలేదు.

**చివరి ఊపిరి ఉన్నంతవరకు పేదల కోసమే** నా చివరి ఊపిరి ఉన్నంత వరకు పేదల కోసమే పనిచేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తా. కష్టంలేని సుపరి పాలన అందించడమే నా లక్ష్యం. మని, ఒక్క రూపాయి లంచం లేకుండా ప్రజలకు సుపరి పాలన అందించేందుకు బాధ్యత తీసుకున్నాం. వాట్సాప్ ద్వారా పౌర సేవలు అందిస్తున్నాం. ఎక్కడ ఏది జరిగినా ఫోన్‌లో సమాచారం తెలుసుకుంటున్నాం. ప్రతి ఇంటి నుంచీ ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలి.

**ప్రజలకు సేవలు ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత** ప్రభుత్వ యంత్రాంగం తప్పు చేస్తే ప్రజల ముందు నిలబెడతాం. యంత్రాంగం పనితీరుపై రానున్న రోజుల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతాం. గతంలో అధికారులు తప్పుచేస్తే చర్యలు తీసుకునేవాళ్లం. ఇక నుంచి అలా ఉండదు. ప్రజలకు సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులపై ఉంది. వారు బాగా పని చేయకపోతే గతంలో తిట్టేవాడినని, ఇప్పుడు ప్రజల ముందు నిలబెడతున్నాం. హార్డ్‌వర్క్ కాదు.. స్మార్ట్‌గా వర్క్ చేయాలి. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలవరకు పనిచే స్తే ప్రజలకు చక్కటి సేవలు అందుతాయి.

**భోగాపురం ఎప్పుడో పూర్తికావాలి..** వెనుక బడిన ఉత్తరాంధ్ర జిల్లాల్లో రానున్న రెండేళ్లలో రూ.2 వేల కోట్లతో ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. విజయనగ రం జిల్లాలోని తోటపల్లి, తారక రామతీర్థసాగర్, గజపతినగరం బ్రాంచ్ కెనాల్ వంటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. నదులు అనుసంధాన ప్రక్రియ కూడా చేపడతాం. విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్, యాక్సెంచర్ వంటి కంపెనీలు వస్తున్నాయి. లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తాయి. ఉత్తరాంధ్రకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు చేపట్టాం. ఎప్పుడో పూర్తికావల్సిన ఈ ప్రాజెక్టును గత పాలకులు నిర్లక్ష్యం చేశారు. కూటమి అదికారం లోకి వచ్చిన తక్షణమే పనులు వేగవంతం చేశాం. వచ్చే ఏడాది ఆగస్టులో ఈ విమానాశ్రయాన్ని ప్రారంభిస్తాం. దీనివల్ల ఈ ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివ ృద్ధి చెందుతుంది.

**పీ-4 ద్వారా లక్ష మంది మార్గదర్శకులు** సమాజంలో అట్టడుగులో ఉన్నవారిని ఆదుకోవాలి. ఆర్థిక అసమానతలు తగ్గించి మెరుగైన జీవన ప్రమాణాలు అందించడానికి పీ-4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో లక్ష మంది మార్గదర్శకులు పది లక్షల మంది బంగారు కుటుంబాలను వ ృద్ధిలోకి తీసుకురానున్నారు (దత్తి గ్రామంలోని రెండు బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న వారిని ముఖ్యమంత్రి అభినందించారు). రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు స ృష్టించే ప్రయత్నం చేస్తే ఖబడ్దార్. ఆడబిడ్డలకు స్వేఛ్ఛ? రక్షణ కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**ఇప్పుడు స్వాతంత్ర్యం వచ్చింది**

గత ప్రభుత్వంలో రహదారులకు ఇరువైపులా ఉన్న పచ్చనిచెట్లను నరికి పరదాలు కట్టుకుని పర్యటించేవారు. ఇప్పుడా విధానానికి స్వస్తి పలకడంతో ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చింది. నాకు కక్షగట్టడం తెలియదు.

**కిడ్నీ రోగి ఇంటికి సీఎం** ముఖ్యమంత్రి చంద్రబాబు దత్తి గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పొట్నూరు అప్పలరాజు ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్ అందజేశారు. ఆయన తల్లికి వ ృద్ధాప్య పింఛను ఇచ్చారు. వారితో కాసేపు కూర్చుని ముచ్చటించారు. గతంలో అప్పలరాజుకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.1.65 లక్షలు వచ్చిందని, ఆయన తల్లి కిడ్నీ దానం చేసిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం ప్రతి నెలా ఆయనకు రూ.10 వేలు, ఆయన తల్లికి రూ.6 వేల పింఛన్ అందుతోంది. కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, సెర్ప్ సీఈవో కరుణ్, జిల్లా కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యంలో వెయ్యి కోట్లు ఆదా!

జీఎసటీ పన్నుల తగ్గింపుతో రాష్ట్ర ఆరోగ్య రంగంలో సుమారు రూ.1,000 కోట్లు ఆదా అవుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ప్రాణాధార మందులపై పన్ను తగ్గించడంతో ప్రజలు నేరుగా కొనుగోలు చేసే మందులు, సర్జికల్స్‌పైన రూ.716 కోట్లు.. ప్రభుత్వం జరిపే కొనుగోళ్లలో రూ.250 కోట్ల వరకూ వ్యయం తగ్గుతుందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. 2024-25లో జరిగిన కొనుగోళ్ల ఆధారంగా ఇకపై సుమారు రూ.1,000 కోట్లు వరకు ప్రజారోగ్యంపై భారం తగ్గుతుందని అంచనా వేస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మందులపై గత నెల 21వ తేదీ వరకూ 12, 5 చొప్పున జీఎసటీ ఉండేది 99 శాతం ఔషధాలు 12 శాతం కేటగిరీలోనే ఉండేవి. ఇప్పుడు దీనిని కేంద్రం ఐదు శాతానికి తగ్గించింది. 'అంటే 7 శాతం వరకూ పన్ను తగ్గింది. క్యాన్సర్ సహా అరుదైన కేటగిరీలో ఉన్న 33 రకాల మందులపై 12 శాతం వరకు ఉన్న పన్నును కేంద్రం పూర్తిగా తొలగించింది. దీనివల్ల ప్రజారోగ్యానికి భారీ ఊరట లభించింది' అని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో సుమారు 35 వేల వరకు మందుల దుకాణాలు, 5 వేలు వరకు టోకు వర్తక సంస్థలు ఉన్నాయి. వీటి ద్వారా 2024-25లో రూ.11,250 కోట్ల విలువైన మందులు, సర్జికల్స్ విక్రయాలు జరిగాయి. జనంపై రూ.1,350 కోట్ల వరకు పన్నుల భారం పడినట్లు రాష్ట్ర ఔషధ నియంత్రణ పరిపాలనా విభాగం తెలిపింది. ఇప్పుడు జీఎసటీ తగ్గింపుతో రూ.703 కోట్ల వరకు భారం తగ్గనుంది. ఇవి కాకుండా క్యాన్సర్, ఇతర అరుదైన మందుల కొనుగోళ్లు రాష్ట్రంలో రూ.112 కోట్ల వరకు ఉంటుందని అంచనా. వీటిపై 12 శాతం పన్ను పూర్తిగా తొలగించినందున సుమారు రూ.13 కోట్ల వరకు బాధితులకు ఉపశమనం లభిస్తుందని అంచనా వేశారు. సదరు సంస్థలు ఖరారు చేసే ఎంఆర్‌పీ ధరల్లోనే జీఎసటీ ఇమిడి ఉందని మంత్రి చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా 2024-25లో రూ.4,077 కోట్ల విలువైన ప్రీ-ఆథరైజేషన్లు ఇచ్చామన్నారు. ఇప్పుడు ఇందులో రూ.2,308.56 కోట్ల వరకూ ఆదా అవుతుందని తెలిపారు. మందులు, సర్జికల్ కొనుగోళ్లలో రూ.40 కోట్ల వరకు మిగులుతుందని చెప్పారు. 'ఏపీఎంఎసఐడీసీ ద్వారా 2024-25లో రూ.679 కోట్లతో మందులు, సర్జికల్ ఐటమ్స్, ఇంప్లాంట్స్, డయాగ్నస్టిక్ కిట్లు, మొదలైన పరికరాలు కొనుగోలు చేశాం. ఇందులో రూ.71 కోట్లు జీఎసటీ కింద చెల్లించాం. జీఎసటీ 2.0 కారణంగా ఈ రూ.71 కోట్లలో రూ.40 కోట్లు ఇకపై చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇలా పరిశీలిస్తే 2.0 సంస్కరణలతో ఏటా సగటున రూ.250 కోట్ల వరకూ ఆదా అవుతుందని అంచనా వేస్తున్నాం' అని వివరించారు.

**రూ.33 కోట్లతో డీ-ఎడిక్షన్ సెంటర్ల బలోపేతం..** రాష్ట్రంలో డీ-ఎడిక్షన్ సెంటర్ల బలోపేతానికి రూ.33 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో జిల్లా, బోధనాస్పత్రుల్లో 21 కేంద్రాల్లో వైద్య పరికరాల, మందులు, మౌలిక సదుపాయాల కల్పన, సాంకేతిక వ్యవస్థ మెరుగుపరచడం, సిబ్బందికి ప్రోత్సాహకాలు, అవగాహన కార్యక్రమాలు కల్పిస్తామన్నారు. ఆరోగ్య శాఖ నుంచి ఎక్సైజ్ శాఖకు ప్రతిపాదనలు పంపించామని, 21 కేంద్రాల ద్వారా వ్యసనాల బారినపడిన వారిని వాటి నుంచి బయటకుతెచ్చి సన్మార్గంలో నడిచే విధంగా కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందని చెప్పారు.

# జిల్లాకు భారీ వర్ష సూచన

### - యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### - కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

జిల్లాలో రానున్న రెండు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా అధికార యంత్రాంగంతో టెలీకానారేన్స్‌లో మాట్లాడారు. వంశధార, నాగావళి నదీ తీర పరివాహక ప్రాంతాల్లో వరద ముప్పు పొంచి ఉందని అన్నారు. ఈ నదుల్లోని నీటిమట్టాలు శుక్రవారం ప్రమాదకర స్థాయిని దాటే అవకాశం ఉందని, మూడో ప్రమాదకర స్థాయికి చేరితే శ్రీకాకుళం, గార, కొత్తూరు, పోలాకి, జలుమూరు, నరసన్నపేట మండలాల్లోని సుమారు 48 గ్రామాలు తీవ్రంగా ప్రభావితమవుతాయని అన్నారు. నాగావళి పరివాహక ప్రాంతాలైన ఆముదాలవలస, ఎచ్చెర్ల, బూర్జ మండలాల్లోని 11 గ్రామాలకు ముంపు హెచ్చరిక ఉండవచ్చని తెలిపారు. యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు, నదీతీర ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చూడాలని, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు వారికి కేటాయించిన స్థానాల్లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసర సమయంలో 08942-240557 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. సహాయక బృందాలు విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.



## పీహెచ్‌సీ వైద్యాధికారులకు న్యాయం చేయాలి

### ధర్నా చేస్తున్న పీహెచ్‌సీ వైద్యులు

### -డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద ధర్నా

పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న వైద్యాధికారుల సమస్యలను పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని ఆ అసోసియేషన్ జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా వారు స్థానిక డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి ఏడురోడ్ల జంక్షన్ వరకు నల్ల బెలూన్లు చేతబూని, నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 20 ఏళ్లకు పైగా పీహెచ్‌సీ వైద్యులు ఎటువంటి పదోన్నతులు లేకుండా పనిచేస్తున్నారని, ఇది అన్యాయమని పేర్కొన్నారు. నాలుగేళ్లు సర్వీసు దాటిన వారికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇన్ సర్వీస్ పీజీ కోటాను 30 శాతానికి పెంచాలని, పక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా 30 శాతం కోటా అమల్లో ఉందని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులకు 50శాతం మూలవేతనం భత్యంగా ఇవ్వాలని, అన్ని దీరెకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పీహెచ్‌సీ వైద్యులందరూ ఎమర్జెన్సీ విధులను కూడా బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రతిష‘, మౌని, సుధీర్, పావని, నవీన్, సుమ, శ్రీనాథ్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**వైద్య సేవలకు ఆటంకం కలగకుండా చర్యలు:డీఎంహెచ్‌వో** పీహెచ్‌సీ వైద్యుల సమ్మె నేపథ్యంలో రోగులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కె.అనిత తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. జిల్లాలోని 71 పీహెచ్‌సీలో పనిచేస్తున్న వైద్యులు సమ్మెలో ఉన్నారని, వారి స్థానంలో డీసీహెచ్ఎస్ నుంచి 33 మంది వైద్యులను, రిమ్స్ నుంచి 40 మందిని సేవలకు కేటాయించినట్లు తెలిపారు. వైద్యసేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.



# రాష్ట్ర రాబడి పైపైకి!

గత ఏడాది సెప్టెంబరుతో పోల్చితే ఇది 5% అధికమని మార్కెట్ వర్గాలు తెలిపాయి. తాజా పరిణామాలపై డెలాయిట్ పార్టనర్ ఎం.ఎస్. మణి స్పందిస్తూ.. జీఎస్టీ శ్లాబుల్లో మార్పుల కారణంగా ఆర్థిక కార్యకలాపాలు మందగించలేదనడానికి ఈ వసూళ్లు నిదర్శనమని తెలిపారు. సెప్టెంబరు వసూళ్లతో ఈ ఏడాది ఇప్పటివరకు సగటు పన్నుల రాబడి రూ.2 లక్షల కోట్లకు చేరువలో ఉన్నట్టు చెప్పారు.

**ఏపీలో ఇలా పెరిగింది!**రాష్ట్రాల వారీగా చూస్తే.. ఏపీలో జీఎస్టీ వసూళ్లు గత ఏడాది సెప్టెంబరుతో పోలిస్తే 4 శాతం మేరకు పెరిగాయి. గత ఏడాది సెప్టెంబరులో రూ.3,506 కోట్ల జీఎస్టీ వసూలు కాగా, ప్రస్తుతం రూ.3,653 కోట్లకు చేరింది. తెలంగాణలో మాత్రం జీఎస్టీ వసూళ్లు 5 శాతం తగ్గాయి. గత ఏడాది సెప్టెంబరులో తెలంగాణలో రూ.5,267 కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది రూ.4,998 కోట్లు మాత్రమే వచ్చాయి.

# ఎన్నికల కాలం!

రాష్ట్రంలో ఈనెల 9వ తేదీ నుంచి నాలుగు నెలల పాటు ఎన్నికల సీజనే. నవంబరు 11 వరకు పరిషత్, పంచాయతీ ఎన్నికలు.. అవి ముగియగానే మునిసిపల్ ఎన్నికలు, అదే ఊపులో జీహెచ్ఎంసీ ఎన్నికలనూ వెంట వెంటనే నిర్వహించేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై 8న హైకోర్టు ఎలాంటి తీర్పు ఇచ్చినా ఎన్నికలపై ముందుకే వెళ్లాలని సర్కారు భావిస్తోంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోపై హైకోర్టు 8న విచారణ చేపట్టనున్న నేపథ్యంలో కోర్టు స్పందన ఎలా ఉంటుందన్న ఉత్కంఠ నెలకొంది. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని హైకోర్టు స్పష్టం చేస్తే గనక.. కాంగ్రెస్ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించి షెడ్యూల్ ప్రకారం ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో ప్రభుత్వ పెద్దలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం జూమ్ ద్వారా టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులతో నిర్వహించిన సమావేశంలో ఈ నెల 5 వరకు జెట్పీటీసీ సీట్లకు ఆశావహుల జాబితాలు పంపాలని సూచించినట్లు చెబుతున్నారు.

**వరుస ఎన్నికలు** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 9న నోటిఫికేషన్ విడుదల మొదలుకుని, నవంబరు 11 వరకూ పరిషత్, పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో 80శాతానికి పైగా జెడ్పీ స్థానాలను వశం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ ఎన్నికల వ్యూహాన్ని సిద్ధం చేసింది. పరిషత్, పంచాయితీ ఎన్నికలు ప్రక్రియ పూర్తి కాగానే మునిసిపల్ ఎన్నికలను నిర్వహించేందుకు సర్కారు సమాయత్తమవుతోంది. పరిషత్ ఎన్నికలు పూర్తి కాగానే మునిసిపాలిటీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైతే.. డిసెంబరు నెల మొత్తం మునిసిపల్ ఎన్నికల ప్రక్రియే కొనసాగుతుంది. జీహెచ్ఎంసీ పాలక మండలి పదవీకాలం వచ్చే ఏడాది ఫిబ్రవరితో పూర్తి కానుంది. పరిషత్, పంచాయతీ.. మునిసిపల్ ఎన్నికల వేడిలోనే జీహెచ్ఎంసీ ఎన్నికలనూ నిర్వహించాలన్న యోచనలో ప్రభుత్వం ఉంది. జనవరి - ఫిబ్రవరి నెలల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించేందుకు అవకాశం ఉంది. ఈ నెల చివర్లోగానీ.. నవంబరు మొదట్లో గానీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది.

**సంక్రాంతి తర్వాతే.. మంత్రివర్గ విస్తరణ** వచ్చే నాలుగు నెలల పాటు వరుసగా ఎన్నికల నేపథ్యంలో.. రాష్ట్రంలో అప్పటిదాకా ఎన్నికల కోడ్ కొనసాగనుంది. దీంతో సంక్రాంతి తర్వాతే మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీ ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక ఎన్నికల్లో మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరును పరిగణనలోకి తీసుకుని మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణను చేపట్టేందుకు అవకాశం ఉందని చెబుతున్నారు. నామినేటెడ్ పదవుల భర్తీలోనూ ఆయా నాయకులు స్థానిక ఎన్నికల్లో కనపరిచిన పనితీరును పరిగణనలోకి తీసుకోనున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా స్థానిక ఎన్నికల ప్రక్రియ పూర్తయితే వార్డు మెంబర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, జెడ్పీ చైర్మన్‌లు.. మునిసిపల్.. కార్పొరేషన్ చైర్మన్లు ఇలా వేల సంఖ్యలో నేతలు పదవులు పొందనున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక ఎన్నికల్లో పదవులు దక్కని ముఖ్యనాయకులను వడపోసి కార్పొరేషన్ పదవులు కట్ట బెట్టడం రాష్ట్ర నాయకత్వానికి తేలికవుతుందని చెబుతున్నారు. క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వందలాది నామినేటెడ్ పోస్టుల భర్తీకి లైన్ క్లియర్ అవుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## మిథున్ రెడ్డి కపట నాటకాలు ఇక సాగవు:

మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు మిథున్ రెడ్డి జైలు నుండి విడుదలైన తర్వాత నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని, ఇది విడ్డూరమని టీడీపీ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు లావు శ్రీక ృష?దేవరాయులు విమర్శించారు. ఆయన కపట నాటకాలు ఇక సాగవని అన్నారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల జీవితాలను దెబ్బతీసిన మద్యం కుంభకోణం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందని, ఈ కుంభకోణంలో వేలాది కుటుంబాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 30 వేల మంది మహిళల తాళిబొట్లు తెగిపోవడం వంటి విషాదకర పరిణామాలు రాష్ట్ర చరిత్రలో మిగిలిపోయాయని అన్నారు. జగన్ ప్రభుత్వం కాలంలో జరిగిన రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణం గురించి యావత్ దేశం ఇప్పటికే తెలుసుకుందని, ఈ వ్యవహారంలో ప్రతి దశలోనూ మిథున్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అనేక వర్గాలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. మద్యం పాలసీ రూపకల్పన నుండి సరఫరా ఆర్డర్లు మలచడం, కంపెనీల నుండి లంచాలు వసూలు చేయడం, వాటిని తాడేపల్లి కేంద్రానికి మళ్లించడం వంటి అంశాలన్నీ వెలుగులోకి వచ్చాయని గుర్తు చేశారు. ముఖ్యంగా కొన్ని సంస్థలకు మాత్రమే ప్రత్యేక ఆర్డర్లు ఇవ్వడం, బంగారం, నగదు రూపంలో లాభాలు పొందడం, హవాలా నెట్‌వర్క్ ద్వారా కోట్ల రూపాయల లావాదేవీలు జరగడం వంటివి మద్యం కుంభకోణం యొక్క తీవ్రతను చూపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో అదాన్ డిస్టిలరీస్ వంటి సంస్థలతో సంబంధం కూడా ప్రశ్నలు రేకెత్తిస్తోందని అన్నారు. ప్రజల రక్తం, చెమటతో వచ్చిన సొమ్మును కుంభకోణాల ద్వారా దోచుకోవడమే కాకుండా, విషపూరిత మద్యం విక్రయించి బలహీనవర్గాలను దెబ్బతీసిన చరిత్ర మిథున్ రెడ్డిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుండి సానుభూతి పొందేందుకు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.

# పొగాకు ధరలు పతనం

దక్షిణాది పొగాకు మార్కెట్ తిరోగమనంలో నడుస్తోంది. కొనుగోళ్లు చివరి దశకు చేరుకున్న వేళ ధరలు పెరగాల్సిందిపోయి దిగజారుతున్నాయి. వ్యాపారులు సిండికేట్‌గా మారి గరిష‘ ధరలను దిగ్గోస్తున్నారు. వారం రోజులుగా సగటున కిలోకు రూ.15నుంచి రూ.20 మేర ధరలు తగ్గించి వేశారు. నెల క్రితం వరకు దక్షిణాదిలో కిలో గరిష‘ ధర రూ.280 ఉండగా క్రమంగా తొలుత రూ.300, తర్వాత రూ.330.. అలా వారం క్రితం వరకూ రూ.346కు పెంచి వ్యాపారులు ఇచ్చారు. దీంతో రైతుల్లో కాస్తంత ఉత్సాహం కనిపించింది. అయితే వారంలోనే వారి ఆశలు అడియాశలయ్యాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ధరలు పతనం దిశగా సాగుతున్నాయి. అత్యధిక శాతం మేలు రకం బేళ్లను కిలో రూ.320 నుంచి రూ.325 లోపే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఇంకా తగ్గుతాయన్న సంకేతాలను కూడా బయ్యర్లు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితిపై రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ విషయమై బుధవారం కొండపి వేలం కేంద్రంలో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు.

**కొనుగోళ్లను పరిశీలించిన ఈడీ విశ్వశ్రీ** పొగాకు బోర్డు ఈడీ విశ్వశ్రీ బుధవారం ఒంగోలు-2 వేలం కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోళ్లను పరిశీలించారు. అనంతరం రైతులతో కొంతసేపు సమావేశమయ్యారు. దిగజారుతున్న గరిష‘ ధరల విషయాన్ని రైతు ప్రతినిధులు ఆమె ద ృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు పొగాకు కొనుగోలు చేస్తున్న వివిధ కంపెనీల బయ్యర్లతో స్థానిక ఆర్ఎం కార్యాలయంలో అధికారులు సమావేశం నిర్వహించారు. బోర్డు ఆక్షన్ మేనేజర్ రామాంజనేయులు, ఒంగోలు ఆర్ఎం రామారావు ఈ సమావేశాన్ని నిర్వహించి వేలం ప్రక్రియకు ఆటంకం కలగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు.



# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 01. (నంది పత్రిక ):నంద్యాల టౌన్ 19 వ వార్డు పొన్నాపురం కాలనీ నందు 19 వార్డ్ టిడిపి ఇంచార్జ్ షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్ లు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అందజేసారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 1 అక్టోబర్ 2025 వ తేదీన నంద్యాల పోన్నాపురం కాలనీలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు , దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల దస్తగిరి , ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథరెడ్డి , మున్సిపల్ కమిషనర్ శేషన్న , వెంకట దాసు , మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , పోన్నాపురం కాలనీ , పోన్నాపురం టిడిపి నాయకులు , టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు





## నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ గా జంకుల మాధవి



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 01. (నంది పత్రిక ):పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ గా జంకుల మాధవి లత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత డిపో మేనేజర్ గంగాధర్ రావు పదోన్నతి మీద వెల్లడంతో ఆయన స్ధానంలో డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది పూల బుకే లతో స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 01. (నంది పత్రిక ):నంద్యాల ఎన్టీఆర్ షాది ఖానా నందు నిర్వహించిన కార్యక్రమంలో స్మార్ట్ రేషన్ కార్డులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుల మతలకు అతీతంగా సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందజేస్తున్నామని, అదేవిధంగా 'క్యూఆర్ కోడ్ సౌకర్యంతో కూడిన ఈ కార్డును స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు సరుకులు తీసుకున్న వివరాలు వెంటనే ప్రభుత్వానికి చేరుతాయిని . దీంతో పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని. పోర్టబులిటీ విధానం ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించాం.' పేర్కొన్నారు. .ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ , నంద్యాల ఆర్డీవో , మున్సిపల్ కమిషనర్ , ప్రజా పంపిణీ అధికారులు , ప్రభుత్వ అధికారులు , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## జిల్లాలో అక్టోబర్ మాసంలో 2,39,256 మందికి రూ.103.88 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

### లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, నంది పత్రిక.....ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అక్టోబర్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 39 వేల 256 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ. 103. 88 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా స్థానిక భగత్ సింగ్ నగర్ వీధిలో షేక్ మాబి, మౌలా హుస్సేన్, లక్ష్మయ్య, హుస్సేన్ బి, మక్బూల్ లకు వృద్ధాప్య పెన్షన్, ఆశీర్వాదమ్మ, పద్మావతి లకు వితంతువు పెన్షన్, పార్వతి, ఖాజా బి లకు వైకల్య పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు... ఈ సందర్భంగా పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు... పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి వచ్చి అందిస్తున్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.... వారు నివాసం ఉంటున్న ప్రదేశంలో వైర్లు కిందికి ఉన్నాయని, వర్షం పడితే డ్రెయిన్లు నిండి కాలువ నీరు రోడ్ మీద ఉండడంతో దోమలు వస్తున్నాయని, కొంతమంది తమకు పెన్షన్ శాంక్షన్ చేయించాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు... కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, నంది పత్రిక.....అమ్మవారి అనుగ్రహంతో జిల్లా ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు..చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగను జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గా మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, జిల్లా సుభిక్షంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## వీల్ చైర్ అందచేసిన నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం

### -పేద దివ్యాంగులకు నిరంతర సహకారం: డాక్టర్ రవి కృష్ణ



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 01. (నంది పత్రిక ):పక్షవాతంతో మంచానికే పరిమితమైన రామయ్య అనే వృద్ధునికి చక్రాల కుర్చీ అవసరం వున్నదని తెలపడంతో,నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున అతని సోదరుడు లక్ష్మయ్య గురుస్వామికి చక్రాల కుర్చీ అందచేశారు.నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.పీ.వి. రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష? మాట్లాడుతూ నిరుపేద దివ్యాంగులకు సహకారం సంఘం తరపున, లయన్స్ క్లబ్, ఐఎంఏ, మరియు ఇతర దాతల సహకారంతో నిరంతరం కొనసాగిస్తామన్నారు.అవసరమున్న దివ్యాంగులు సంఘం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణయ్యతో పాటు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పీవీ సుధాకర్ రెడ్డి, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, దివ్యాంగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు వెంకటరావు, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్, కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు తోట శ్రీనివాస్, రామయ్య, మురళీధర్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న బుట్టబొమ్మ బొమ్మల కొలువు





నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 01. (నంది పత్రిక ):రామకృష్ణ అటానమస్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గత 11 రోజులుగా సెప్టెంబర్ 20 నుండి జరుగుతున్న ఏక్ భారత్ శ్రేష' భారత్ జాతీయస్థాయి ఎన్సిసి క్యాంపులో భాగంగా బుట్ట బొమ్మ బొమ్మల కొలువులి ఎక్స్పో మరియు ఎగ్జిబిషన్ ఆసక్తిదాయకంగా సాగింది. బీహార్ జార?ండ్ నుండి వచ్చినటువంటి కాడెట్స్ ఇక్కడ ప్రదర్శించిన కొండపల్లి, ఏటికొప్పాక, ధర్మవరం తదితర ప్రాంతాల నుండి సేకరించిన పురాతన సాంప్రదాయ బొమ్మల కొలువు మరియు ప్రదర్శనను తిలకించడమే కాకుండా కొనుగోలు కూడా చేశారు. ఈ బొమ్మల కొలువును ఎక్స్పోన్ నిర్వహించిన శ్రీమతి లావణ్య రామకృష? విద్యాసంస్థల పూర్వ విద్యార్థి. నంద్యాల పట్టణంలో బుట్టబొమ్మ షాపును నిర్వహిస్తూ ఒక కొత్త తరం ఎంటర్ప్రెన్యూర్ తో ముందుకు వెళ్తున్న లావణ్యను కళాశాల చైర్మన్ రామకృషా?రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా రామకృష? విద్యా సంస్థల అధినేత చైర్మన్ ప్రొఫెసర్ రామకృషా?రెడ్డి మాట్లాడుతూ గత 11 రోజులుగా జరుగుతున్న జాతీయస్థాయి ఎన్సిసి క్యాంపులో భాగంగా ఈ బొమ్మల కొలువు బుట్టబొమ్మ ఎక్స్పో ప్రారంభిస్తూ ఎంత ఆసక్తిగా శ్రీమతి లావణ్య నిర్వహించిన ఈ కార్యక్రమానికి అభినందనలు తెలియజేస్తూ ప్రాచీన కళలు ఉట్టిపడే విధంగా మన సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ధర్మవరం, కొండపల్లి, ఏటికొప్పాక నుండి సేకరించిన బొమ్మల కొలువు మరియు కొనుగోలు ఎక్స్పో క్యాంపుకు హాజరైన 500 మంది ఎన్సీసీ క్యాడేట్స్ తిలకించడమే కాకుండా కొనుగోలు కూడా చేశారు. ఇలాంటివారిని మనమందరము ప్రోత్సహించాలి అని వీలైతే నంద్యాల పట్టణంలో టిటిడి కళ్యాణ మండపం రోడ్డు వందేమార్ట్ పక్కన ఉన్న బుట్ట బొమ్మ ఎక్స్పో షాపును కూడా సందర్శించి ప్రోత్సహించాలని అన్నారు. బీహార్ జార?ండ్ నుండి వచ్చిన ఎన్సీసీ కాడేట్స్ భారీ ఎత్తులో బొమ్మలను కొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి లావణ్య మాట్లాడుతూ క్రొత్త తరహా ఎంటర్ప్రెన్యూర్ లో మాలాంటి వాళ్లను ప్రోత్సహిస్తున్న రామకృషా?రెడ్డి సారుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్సిసి క్యాంపులో కార్యక్రమాలు ఎక్కువగా ఉండడం సమయం లేకపోయినా కూడా సమయాన్ని కల్పించుకొని ఈ ఎక్స్పో కార్యక్రమాన్ని నిర్వహించానని ఇందుకు అవకాశం కల్పించిన రామకృష? రెడ్డి సార్ కు ఎన్సిసి గ్రూప్ కమాండర్ కాల్నెల్ అలోక్ త్రిపాఠి మరియు కాల్నెల్ జోబి ఫిలిప్ లెఫ్టినెంట్ కాల్నెల్ శ్రీ ప్రియ మేడం తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రూప్ కమాండర్ కాల్నెల్ అలోక్ త్రిపాఠి ఎన్సిసి సిబ్బంది అందరూ ఈ బుట్ట బొమ్మ ఎక్స్పోను ఆసక్తిగా తిలకించారు. అవకాశము ఉన్న వాళ్ళందరూ కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి సిబ్బంది ఎన్సిసి పి ఐ స్టాప్ ఎన్సిసి క్యాడెక్స్ పాల్గొన్నారు.




## దేవులపల్లి రమేశ్ కు జాతీయ సాహితీ కిరీటి పురస్కారం



సిద్దిపేట, అక్టోబర్ 01 సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కవి రచయిత దేవులపల్లి రమేశ్ కు జాతీయ సాహితీ కిరీటి పురస్కారం లభించింది. హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో జరిగిన శ్రీశ్రీ కళా వేదిక,155 వ పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా శ్రీశ్రీ కళా వేదిక, మేనేజింగ్ డైరెక్టర్ డా.కత్తి మండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, యువజన అధ్యక్షులు గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్, చేతుల మీదుగా కవి, రచయిత, బీసీ గురుకుల ఎంజేపీ తెలుగు అతిధి ఉపాధ్యాయుడు, దేవులపల్లి రమేశ్ సాహిత్య సేవలు అందిస్తున్నందుకు గాను జాతీయ సాహితీ కిరీటి పురస్కారంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రచయిత దేవులపల్లి రమేశ్, మాట్లాడుతూ. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన ప్రతి తెలుగు వారి మీద ఉందని జాతీయ స్థాయిలో సాహితీ కిరీటి పురస్కారం ఇచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్య లక్ష్మి, నూక సంపత్ కుమార్,సతీష్, విజయ్ కుమార్, కరుణాకర్,వివిధ రాష్ట్రాల కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం లింగస్వామికి జాతీయ సాహితీ కిరీటి పురస్కారం



నల్గొండ, అక్టోబర్ 01 నల్గొండ జిల్లా దోమలపల్లి గ్రామానికి చెందిన కవి,రచయిత గడ్డం లింగస్వామికి జాతీయ సాహితీ కిరీటి పురస్కారం లభించింది. హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో జరిగిన శ్రీశ్రీ కళా వేదిక,155 వ పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా శ్రీశ్రీ కళా వేదిక మేనేజింగ్ డైరెక్టర్ డా.కత్తి మండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, యువజన అధ్యక్షులు గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్, చేతుల మీదుగా కవి, రచయిత,వ్యాసకర్త ఎంజేపీ గురుకుల ప్రభుత్వ తెలుగు అధ్యాపకులు గడ్డం లింగస్వామిని సాహిత్య సేవలు అందిస్తున్నందుకు గాను జాతీయ సాహితీ కిరీటి పురస్కారంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రచయిత గడ్డం లింగస్వామి మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి తెలుగు వారి మీద ఉందని జాతీయ స్థాయిలో సాహితీ కిరీటి పురస్కారం ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్య లక్ష్మి,నూక సంపత్ కుమార్,సతీష్,విజయ్ కుమార్, కరుణాకర్,వివిధ రాష్ట్రాల కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ రజతోత్సవ (సిల్వర్ జూబ్లీ) వేడుకలు.







## బిఎస్ఎన్ఎల్ సంస్థ ఏర్పాటు అయ్యి 25 సంవత్సరాలు పూర్తి.

**కర్నూలు నంది పత్రిక.....** సురక్షితమైన ,అతి తక్కువ ధరలతో, విశ్వసనీయమైన సేవలతో బిఎస్ఎన్ఎల్ భారత్ ను కలుపుతోందని ,25 వ వ్యవ సందరరేగా బిఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి రమేష్ .భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ సంస్థ ఏర్పాటు అయ్యి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందరరేగా రజతోత్సవ వ వేడుకలను జరుపుకుంటున్న దని , బిఎస్ఎన్ఎల్ సురక్షితమైన, చౌక ధరలతో, నమ్మకమైన సర్వీసులతో భారతదేశన్నంతటినీ కలుపుతున్నదని కర్నూలు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి .రమేష్ తెలిపారు.స్థానిక బిఎస్ఎన్ఎల్ భవన్ నందు జరిగిన వ్యవస్థాపక దినోత్సవం సమావేశంలో మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సంస్థ ఉద్యోగులకు, వినియోగదారులకు మరియు భాగస్వాములకు బిఎస్ఎన్ఎల్ వ్యవస్థాపక మరియు రజతోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సంస్థ అక్టోబర్ 1వ తేదీ 2000 వ సంవత్సరంలో ప్రభుత్వ రంగ పబ్లిక్ సెక్టార్ యూనిట్ గా రూపుదిద్దుకున్నప్పటి నుండి ప్రజలకు చేరువగా మారుమూల గ్రామాలకు కాపర్ ద్వారా ల్యాండ్ లైన్, బ్రాడ్ బ్యాండ్ సేవలను అందించి టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పూర్తి ఫైబర్ టెక్నాలజీ ద్వారా వాయిస్ మరియు హై స్పీడ్ ఇంటర్నెట్ను అందిస్తున్నదని తెలిపారు . మరియు మొబైల్ సేవలలో గణనీయమైన మార్పు సాధించి ఇటీవలే స్వదేశీ టెక్నాలజీతో అభివ ృద్ధి చేసిన 4 జి సర్వీసులను భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ గారు జాతికి అంకితం చేయడం జరిగిందని తెలిపారు. ప్రపంచంలోనే స్వదేశీ టెక్నాలజీని ఉపయోగిస్తున్న ఆరవ అతిపెద్ద సంస్థగా బిఎస్ఎన్ఎల్ రూపుదిద్దుకుందనీ తెలిపారు. వినియోగదారులు తమ పాత సిమ్ కార్డులను 4 జి సిమ్ కార్డులుగా మార్చుకోవాలని తెలిపారు.మరియు కార్పొరేట్ సంస్థలకు కావలసిన హై స్పీడ్ మరియు బ్యాండ్ విడ్త్ సేవలను ఇంటర్నెట్ లీస్డ్ లైన్ల ద్వారా, ఎంపీ ఎల్ ఎస్ వర్చువల్ ప్రైవేట్ నెట్వర్క్ ఇతరత్రా కార్పొరేట్ సేవలను అతి తక్కువ ధరలో, నమ్మకమైన మరియు విశ్వసనీయమైన సర్వీస్ లను అందిస్తున్నదని తెలిపారు. ప్రస్తుతం అత్యాధునిక టెక్నాలజీతో భారత్ ఫైబర్ ఇంటర్నెట్ సర్వీసులు మరియు మొబైల్ సర్వీస్ ల ద్వారా విద్యార్థులకు ఆన్లైన్ విద్య, టెలి మెడిసిన్ మరియు సాఫ్ట్వేర్ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హెూం ద్వారా విధులను నిర్వర్తించడానికి ఇంటర్నెట్ సేవలను అందించి ప్రజల మనసులను గెలుచుకుంటున్నదని తెలిపారు. టెలికాం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్ (టిఐపి) విధానం ద్వారా ఫైబర్ ఇంటర్నెట్ సేవలను మారుమూల గ్రామాలకు కూడా అందిస్తున్నామని తెలిపారు. ఫ్రాంచేజీలు , రిటైలర్ల ద్వారా మొబైల్ సేవలను ప్రజలకు చేరువగా అందిస్తున్నామని తెలిపారు.కొత్తగా బిఎస్ఎన్ఎల్ ట్రిపుల్ ప్లే సర్వీసులను ప్రారంభించామని , ఒకే ఫైబర్ ద్వారా ఇంటర్నెట్, వైఫై , టెలిఫోన్ మరియు టీవీ, ఓటిటి సర్వీసులను అందిస్తున్నామని తెలిపారు. కేవలం రూ.400 లకే ఇంటర్నెట్ సౌకర్యాన్ని , అన్ లిమిటెడ్ కాల్స్ , టీవీ మరియు ఓటిటి ప్యాకేజీలను, కలిపి కేవలం రూ. 400/- కె అందుబాటు ధరలో అందిస్తున్నామని తెలిపారు.బిఎస్ఎన్ఎల్ ఎఫ్ టి టి హెచ్ లో సరికొత్త ప్లాన్:సిల్వర్ జూబ్లీ సందరరేగా కేవలం రూ. 625/-లకే 75 ఎంబిపిఎస్ స్పీడ్ తో (2500 జిబి వరకు) టీవీ మరియు ఓటీటీ లతొ కలిపి బిఎస్ఎన్ఎల్ సిల్వర్ జూబ్లీ ప్లాన్ పేరుతో సరికొత్త ప్లాన్ ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్లో టీవీ ఫ్రీ ఛానల్ లతోపాటు స్కైప్రో హిందీ ఫుల్ ఫ్యామిలీ మ్యాక్స్ హెచ్డీ టీవీ ఛానళ్లు మరియు జియో హాట్ స్టార్ ప్లాన్ మరియు సోనీ లీవ్ ప్రీమియం ఓటీటీ లు పొందవచ్చు. వినియోగదారులు తమ పాత సిమ్ కార్డులను 4 జి సిమ్ కార్డులుగా మార్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ సాయినాథ్ మరియు ఏ జి ఎం లు , వి.శ్రీను నాయక్ , దేవచంద్ నాయక్ , లక్ష్మ నాయక్, మురళీకృష? , నారాయణ స్వామి, వి జాన్సన్ మరియు నారాయణ స్వామి , ఇతర బిఎస్ఎన్ఎల్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతన్నలకు యంత్ర పరికరాలపై జి ఎస్ టి తగ్గింపు అవగాహన

### -సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్

### -ఎ వో ఆమిరున్నిసా బేగం



**కొత్తపల్లి - నంది పత్రిక :** రైతులకు ఉపయోగపడే యంత్ర పరికరాలపై జి ఎస్ టి తగ్గింపు,సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు బుధవారం కొత్తపల్లి మండలంలో ట్రాక్టర్స్ ర్యాలీ, సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ద్వారా రైతులకు ట్రాక్టర్లు %ట% యంత్ర పరికరాలు పై 12-18% నుండి 5% తగింపు వుంది అని తెలియచేసారు మండల వ్యవసాయ అధికారి గారి కార్యాలయంలో యంత్ర పరికరాలను ప్రదర్శించడం జరిగింది. సూపర్ జీఎస్టీ ద్వారా పరికరాల రేట్లు తగ్గుతాయని విషయం రైతులందరికి తెలియజేసారు కూటమి ప్రభుత్వం వ్యవసాయానికి అండగా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారులు శ్రీనివాసులు, నాగశ్రీ, రైతు సేవా సిబ్బంది జావీద్, ఇమ్రాన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# జీఎస్టీ పన్నులు తగ్గాయి.. ప్రయోజనం పొందండి

### దుకాణదారులు పాత రేట్లకు అమ్మొద్దు

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




**కర్నూలు, నంది పత్రిక.....**జీఎస్టీ పన్నులు గణనీయంగా తగ్గాయని, ప్రజలు ప్రయోజనం పొందండి అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక భగత్ సింగ్ నగర్ లో జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసి, జీఎస్టీ పన్నుల తగ్గింపు పై జిల్లా కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు..అనంతరం సి క్యాంప్ రైతు బజార్ లో ప్రజలకు, దుకాణదారులకు జీఎస్టీ పన్నుల తగ్గింపు గురించి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, ప్యాకేజ్డ్ ఫుడ్స్, ఆరోగ్య సంబంధిత సామాగ్రి, డైరీ %ట% బేకరి ఉత్పత్తులు, స్టేషనరీ, బైక్, కార్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, రైతులకు సంబంధించి ట్రాక్టర్ లు, ఇతర వ్యవసాయ పరికరాలు, తదితర వస్తువులకు గణనీయంగా జీఎస్టీ పన్నులు తగ్గాయని కలెక్టర్ ప్రజలకు కరపత్రాలు అందిస్తూ, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను భగత్ సింగ్ నగర్ లో ఇంటింటికీ పంపిణీ చేసి, జీఎస్టీ పన్నుల తగ్గింపు వల్ల లభించే ప్రయోజనాలను కలెక్టర్ ప్రజలకు వివరించారు.. నిత్యావసర సరుకుల మీద జీఎస్టీ పన్ను తగ్గించడంతో ప్రతి నెల కుటుంబానికి 1000 రూపాయల వరకు ప్రయోజనం కలుగుతుందన్నారు.. షాపింగ్ కి వెళ్లినపుడు షాప్ వారు వేస్తున్న ధరలను గమనించాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు...రైతు బజార్ లో దుకాణదారులతో మాట్లాడుతూ, పాత ధరలకు వస్తువులను పాత ఎమ్మార్పీ ధరలకు అమ్మకూడదని స్పష్టం చేశారు. అలా అమ్మితే ప్రజలు నిలదీయాలని కలెక్టర్ సూచించారు. జీఎస్టీ పన్ను తగ్గింపు ప్రయోజనాలను గురించి పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు...కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



# కర్నూలు జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు , సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెల్పిన....





### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ,

**కర్నూలు నంది పత్రిక....**ఏపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపియస్ పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఆయుధ పూజ ..దుర్గా దేవికి , పోలీసులు వినియోగించే అన్ని రకాల తుపాకులకు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ... జిల్లా ఎస్పీ దంపతులు.జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు , సిబ్బందికి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ , ఏపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపియస్ లు బుధవారం విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి ఏటా ఆనవాయితీ గా చేపట్టే ఆయుధ పూజ ను జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ దంపతులు నిర్వహించారు. పోలీసు ఆయుధాగారంలో పోలీసులు వినియోగించే ప్రతీ ఆయుధాన్ని అలంకరించారు. దుర్గాదేవి చిత్రపటానికి, జమ్మిచెట్టుకు, పోలీసు వాహనాలకు పూజలు చేశారు.విజయాలకు చిహ్నమైన ఈ విజయదశమి అందరికి విజయం చేకూర్చాలని , సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను జరుపుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ , ఏపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపియస్ లు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ , కర్నూల్ డిఎస్పీ జె. బాబు ప్రసాద్, సిఐలు , ఆర్ ఐలు , ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు





# జీఎస్టీ, సేవింగ్స్ పై సమావేశం

**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబరు 1:** రైతన్నకు చేయూత అందివ్వడం ద్వారా దేశ ప్రగతికి బాటలు వేస్తుందని మనీ ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అన్నారు. బుధవారం బి కోడూరు గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎంతటాలపై జిఎస్టి 12 శాతం నుండి ఐదు శాతం తగ్గింపుతో రైతు జీవన ప్రమాణాలు మెరుగుపడి ఆదాయం రెట్టింపు అవుతుందని తెలిపారు. ట్రాక్టర్ ట్రాలీలు ట్రాక్టర్ మరియు వ్యవసాయ పనిముట్లు పై ఏడు శాతం జీఎస్టీ కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని రైతులు తగ్గిన ధరలకే ట్రాక్టర్లు మరియు ట్రాక్టర్ పరికరాలు ర్యాలీలు తక్కువ ధరలతో పొందవచ్చునని తెలిపారు. ఉద్యాన వన అధికారి ధరణి మాట్లాడుతూ కూరగాయలు పండ్ల సాగు చేసే రైతులకు డ్రిప్ పరికరాలు స్ప్రింకర్లపై ఏడు శాతం తగ్గింపుతో అందుబాటయని బోరు బావులను రైతులు కూరగాయలు సాగు చేసుకుని లాభాలు పొందాలని తెలిపారు. పశువైద్యాధికారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పశువుల దాన పై జిఎస్టి ఏడు శాతం తగ్గినందున నాణ్యమైన పాలు పొందుటకు రైతులకు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ వసుధారెడ్డి నంద్యాల ఏపిడి స్టైల్ పంచాయతీ సెక్రెటరీ రాంగోపాల్ రెడ్డి, వివిఆర్ఓ తిరుపాలయ్య, వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుభాషిని,గ్రామ నాయకులు చలమయ్య, బాలుడు,సుధాకర్ రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.




# జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



### జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు, నంది పత్రిక .....**ఈ నెల 16 వ తేదీన ప్రధానమంత్రి జిల్లాలోపర్యటించనున్నట్లు ప్రాథమికంగా సమాచారం అందిన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రధానమంత్రి పర్యటనపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి ఇంకా అధికారికంగా షెడ్యూల్ విడుదల కాలేదన్నారు..కానీ ప్రాథమికంగా సమాచారం అందిన నేపథ్యంలో ఇప్పటినుంచే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. నగరంలో 4 వేల మందితో సమావేశం, రోడ్ షో నిర్వహించే అవకాశం ఉన్నందున వేదిక, వాహనాల పార్కింగ్, హెలిపాడ్ ఏర్పాట్లపై ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి ఎస్ ఈ తదితరులతో చర్చించారు.. నగరంలో సుందరీకరణ, పారిశుద్ధ్యం, రోడ్ల మరమ్మతులు చేయాలని మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ ను ఆదేశించారు. హెలిపాడ్ ల నిర్మాణంపై ఆర్ అండ్ బి ఎస్ ఈ తో చర్చించారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు రోడ్ షో నిర్వహణ, పార్కింగ్ అంశాలపై సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్వో వెంకట నారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, డీఎస్పీ బాబూ ప్రసాద్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు.



# జిల్లాలో చెరువులు నింపాలి.. భూగర్భజలాలు పెంపొందించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



**కర్నూలు , నంది పత్రిక.....**జిల్లా లో ఉన్న చెరువులను నింపాలని, భూగరజేలాలను పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాల్ లో జిల్లాలో చెరువులు నింపడం, భూగర్ జలాలు పెంపొందించడం అంశాలపై ఇరిగేషన్, భూగర్ జల శాఖ, డ్వామా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 11 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు మరమ్మత్తులు చేయించి, వాటిని హంద్రీ నీవా నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలని ఎస్ ఈ బాలచంద్రారెడ్డిని ఆదేశించారు. ఇందుకు తగిన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే జిల్లాలోని చెక్ డ్యాములను మరమ్మతులు చేసేందుకు ఎస్టిమేషన్ లు తయారు చేసి మూడు రోజుల లోపల పంపాలని డ్వామా పీడీ ని ఆదేశించారు..చెరువులు, చెక్ డ్యాం లు నింపడం ద్వారా భూగర్ జలాల స్థాయి పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మద్దికెర,ఆస్పరి తదితర మండలాలలో కొన్ని గ్రామాలు వేసవిలో త్రాగునీటికి ఇబ్బంది ఉండే అవకాశం ఉంటే, ఇప్పటినుండే తగు చర్యలు తీసుకొని తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇతర చెరువుల మరమ్మతులకు కావలసిన నిధుల మంజూరు కోరుతూ ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ తెలిపారు. ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి జిల్లాలోని నీటి వనరుల గురించి వివరిస్తూ... జిల్లాలో 57 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల లో 20 ట్యాంకులను వంద శాతం నింపడం జరిగిందని, పంట పొలాలకు నీరు సరఫరా చేస్తూ ఉన్నందున మిగిలిన చెరువులు దాదాపు 75, 50 శాతం తో ఉన్నాయని, ఫిబ్రవరి మాసానికి పూర్తిస్థాయిలో నింపడం జరుగుతుందని వివరించారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ ఈ పాండురంగయ్య , ఎంఐ ఈఈ వెంకట రాముడు , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఈఈ గుణకర్ రెడ్డి , డ్వామా పిడి వెంకటరమణయ్య , గ్రౌండ్ వాటర్ డి డి సన్నన్న ,సిపిఓ భారతి , ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అబ్దుల్ ఖాదర్ , ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్లు జిలాని బాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

### - తహసీల్దార్ ఉమారాణి



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని అన్ని గ్రామాల్లో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తజయసూర్య ఆదేశాల మేరకు రేషన్ కార్డుదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తాసిల్దార్ ఉమారాణి తెలిపారు.బుధవారం నందికుంట, లింగాపురం గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ ,క్లస్టర్ ఇంచార్జ్ నారపరెడ్డి, తాసిల్దార్ ఉమారాణి సమక్షంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించారు. ఆయా గ్రామాలలో ఉన్న రేషన్ దుకాణాల ద్వారా పాత రేషన్ కార్డుదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపడుతున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాధాక ృషా?రెడ్డి, మారన్న, శేఖర్, జోహారుల్లా వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**పోరుమామిళ్ల, అక్టోబర్ 1 (నంది పత్రిక):** పోరుమామిళ్ల పట్టణంలోని విజయ హైస్కూల్ లో 1992-1995 మధ్య విద్య నభ్యసించిన బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు బయాలజీ అబ్బవరం పెద్దిరెడ్డి,స్కూల్ డైరెక్టర్ విజయలక్ష్మి ,హిందీ పండిట్ షఫీ, రామయ్య, సోషల్ రామచంద్రా రెడ్డి, ఇక్బాల్, ఇంగ్లీష్ షఫీ, తెలుగు రామ బ్రహ్మము లను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులంతా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం వారు చేసిన ఉద్యోగాలను వ్యాపారాలను గురించి మాట్లాడుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చంద్ర బాలి రెడ్డి, శివయ్య,పాపయ్య, ఎస్ శ్రీనివాసులు, కేవీ సుబ్బన్న, నాగేశ్వర్ రెడ్డి ఖాజావలి ,హాఫీజ్, శ్రీకాంత్ మరియు పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు

## పంచలింగాల గ్రామంలో పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

### కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి తో పాటు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్న ఎంపీ



**కర్నూలు నంది పత్రిక....** కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివ ృద్ధి తో పాటు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... ఇంటింటికి తిరిగి లబ్దిదారులకు పెన్షన్ డబ్బులను అందజేశారు.. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో రాష్ట్రం ఎలాంటి అభివ ృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు.. కూటమి ప్రభుత్వం అధికారం చెపట్టిన అతి తక్కువ కాలంలోనే రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేసిందన్నారు... ఇక కర్నూలు జిల్లా ఇటు పరిశ్రమల పరంగా, అటు ఇరిగేషన్ పరంగా అభివ ృద్ధి చెందబోతుందని ఆయన తెలిపారు...

## జీఎస్టీ తగ్గింపు పై దుకాణా దారులకు అవగాహన



**మంత్రాలయం , న్యూస్ :-** మండల కేంద్రమైన మంత్రాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జిఎస్టి తగ్గింపు పై దుకాణా దారులకు ఎంపీడీవో నూర్జహాన్ ,పంచాయతీ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి లు బుధవారం అవగాహన కల్పించి , కరపత్రాలను అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జిఎస్టి విధానంతో అన్ని రకాల వస్తువులపై ధరలు తగ్గాయన్నారు. విదేశీ వస్తువులు వాడకం తగ్గించి , స్వదేశీ వస్తువులను మాత్రమే వాడాలన్నారు. అనంతరం ప్రతి దుకాణానికి వెళ్ళి జీఎస్టీ ప్రయోజనాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అధికారులు మహేదేవ , పవన్ , రవి హానుమంతు , తదితరులు ఉన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గైనిక్ విభాగంలో పెన్‌లెస్ లేబర్ డెలివరీ క్లినిక్ ప్రారంభం

### ఆసుపత్రి అడిషనల్ డి ఎం ఈ సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,

**కర్నూలు నంది పత్రిక.....**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గైనిక్ విభాగంలో పెన్‌లెస్ లేబర్ డెలివరీ క్లినిక్ ప్రారంభించారు. ప్రసవ సమయంలో తల్లులకు నొప్పి లేకుండా, మరింత సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన ప్రసవం జరగడానికి ఈ క్లినిక్ ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడింది అని అన్నారు.ఆసుపత్రిలో ఆధునిక వైద్య సాంకేతిక పద్ధతుల ద్వారా గర్భిణీ స్త్రీలకు భరోసా కలిగించే విధంగా ఈ సేవలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు.అదే విధంగా, ఆసుపత్రిలోని క్యాన్సర్ విభాగంలో రోగుల నొప్పి నివారణ కోసం పేన్‌లెస్ క్లినిక్ కూడా ఉపయోగపడనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి ఇంచార్జ్ సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, గైనిక్ విభాగపు హెచ్ఓడి, డా.సావిత్రి, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి, డా.రామ్ శివ నాయక్, అనస్తీసియా విభాగపు హెచ్ఓడి డా.విశాల, మరియు గైనిక్ విభాగపు వైద్యులు, వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బన్ని ఉత్సవం ను సంప్రదాయ సంబరంగా జరుపుకోవాలి.

**బన్ని ఉత్సవం పై ... మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**700 మంది పోలీసులతో బన్ని ఉత్సవం కు పటిష్ట భద్రత .**

**340 రింగుల గల కర్రలు సీజ్ చేశాం.**

**200 మంది ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్ చేశాం. .**

**ఉత్సవం ముసుగులో ఎవరూ కూడా తలలకు గాయాలు చేయకూడదని విజ్ఞప్తి.**

**ఉత్సవంలో చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలి.**

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**



**కర్నూలు నంది పత్రిక....** దసరా పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 2 (గురువారం) వ తేది రాత్రి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగే దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవం ను సంప్రదాయ సంబరంగా ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టిందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ తో కలిసి 2 జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించామన్నారు. ఒకటి కర్నూలు కలెక్టరేట్ లో , మరొకటి దేవరగట్టులో నిర్వహించామన్నారు. ఉత్సవాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. 110 సిసి కెమెరాలు, 10 డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. సిసి కెమెరాలకు ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.20 బెడ్ లతో ఒక తాత్కలిక ఆసుపత్రి కూడా ఏర్పాటు చేశామన్నారు.ఉత్సవంలో ఎవరైనా గాయాల పాలైతే వారి కొరకు 104, 108 అంబులెన్స్ వాహానాలు ఏర్పాటు చేశామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా డిస్పీ, సిఐలు, ఎస్సైలతో 15 రోజుల నుండి వరుసగా 20 నుండి 30 చుట్టు పక్కల గ్రామాల ప్రజలలో అవగాహన కల్పించేందుకు సంబరంలాగా ప్రశాంతంగా జరుపుకోవాలని అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు.బన్ని ఉత్సవంలో పరిసర గ్రామాల నుండి 1.5 లక్షల మంది పాల్గొంటారన్నారు. ఉత్సవంలో ఊరేగింపుగా వెళ్ళడానికి దేవుని ముందు నాట్యం,విన్యాసాలు చేసే దానికి రాత్రి వేళ కర్రలతో వెళ్ళడంలో కొందరు వ్యక్తులు కావాలనే మనస్పర్ధలు, పాత కక్షలతో కర్రలతో దాడులకు పాల్పడి గాయాలు చేసుకుంటున్నారన్నారు. 200 మంది ట్రబుల్ మాంగర్స్ , నాటుసారా అమ్మే వ్యక్తులను బైండోవర్ చేశామన్నారు. కార్డన్ సెర్చ్ లలో నాటుసారా , 340 రింగుల గల కర్రలు సీజ్ చేశామన్నారు. దేవరగట్టు పరిసర ప్రాంతాలలో 5 చెక్ పోస్టులు , 10 పికెట్లు ఏర్పాటు చేశామన్నారు. చాలా వరకు గాయాలు కాకుండా చూస్తామన్నారు. బన్ని ఉత్సవం సంబరం లాగా ఆచారించాలని దేవరగట్టు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. బన్ని ఉత్సవం కు ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 7 మంది డిఎస్పీలతో పాటు 700 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామన్నారు.ఉత్సవంలో చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు.

## ప్రాణాలను పణంగా పెట్టిస్తున్న గుంతలు చూసి చూడనట్టు ఉన్న ఆర్ అండ్ బి అధికారులు!

**పోరుమామిళ్ల, అక్టోబర్ 01( నంది పత్రిక):** కడప నుండి విజయవాడకు వెళ్లే ప్రధాన రహదారి అయినపోరుమామిళ్ల మండలంలోని కాలువ కట్ట దగ్గర రోడ్డుపై ఉన్న గుంతలు ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెడుతున్నాయి. ఆ గుంతలు మామూలు గుంతలు కావు మోకాళ్ళ లోతు గుంతలు! ఆటోలు, బైకులు, కార్లు ఏ వాహనం వచ్చినా ఆ గుంతల దగ్గర ఆగక తప్పని పరిస్థితి. చాలాసార్లు ఆటో డ్రైవర్లు వాహనం ఆపి ప్యాసింజర్స్‌ని కింద దించి మళ్లీ ఎక్కించుకుని వెళ్ళేంత దారుణ స్థితి. సడన్‌గా గుంతలు కనిపించి బ్రేక్ వేస్తే వెనుక వాహానాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలాంటి ప్రమాదకరమైన గుంతలు మూడు చోట్ల ఉన్నాయి. ద్విచక్ర వాహనంలో కుటుంబంతో వెళ్ళే వారు ప్రాణాలు తెగతెంపులు చేసుకుంటూ వెళ్ళాల్సి వస్తోంది.

**చూసే వారు లేరా?** పలుమార్లు పత్రికల్లో వార్తలు వచ్చినా "మాకు తెలియదు" అన్నట్టే వేషం వేసుకుంటున్న ఆర్ అండ్ బి అధికారులు. స్థానికుల ప్రాణాలు పోతే తప్ప కదిలే పరిస్థితి కనిపించడం లేదు."ఘోర సంఘటన జరిగాక కదలిక అవసరం లేదు, ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలు పూడ్చి రోడ్డును మరమ్మతు చేయాలి. లేదంటే ప్రజల ప్రాణాలకు బాధ్యత వారిపైనే ఉంటుంది" అని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



## గాంధీనగర్లో స్వస్తి నారి స్వస్తీ కుటుంబ అభియాన్ కార్యక్రమం



**బద్వేల్, అక్టోబరు 1 (నంది పత్రిక):** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రం గాంధీనగర్‌లో స్వస్తి నారి స్వస్తీ కుటుంబ అభియాన్ కార్యక్రమం నిర్వహించబడింది. మున్సిపల్ కమిషనర్ వి.వి. నరసింహారెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ, స్త్రీలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశాయ ముఖద్వార క్యాన్సర్, నోటి క్యాన్సర్ పరీక్షలపై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, తీసుకోవలసిన జాగ్రత్తలు, 11 నుండి 19 సంవత్సరాల వయసులో ఉన్న బాలికలకు నెలసరి సమయములో పాటించవలసిన పరిశుభ్రతా విధానాలు, శానిటరీ ప్యాడ్లు వాడే విధానం గురించి వివరించారు. టీకాలు పూర్తిచేయడం, మలేరియా, డెంగీ జ్వరం, చికున్ గున్యా, ఫైలేరియా వంటి వ్యాధులు, క్షయవ్యాధి నిర్మూలన వంటి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు డాక్టర్ పి. శరత్ చంద్ర, డాక్టర్ సౌమ్య, డాక్టర్ వెంకట సుమన్, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న తదితరులు వైద్య సేవలు అందించారు. మాతా-శిశు సంరక్షణపై ప్రత్యేక ప్రదర్శన కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. కౌమార బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి, అవసరమైన సూచనలు ఇచ్చారు. ఆరోగ్య విద్యా అధికారి బి. వెంగయ్య, ఆరోగ్య పర్యవేక్షకుడు వి. శివరామిరెడ్డి, క్షయ వ్యాధి నిర్మూలన పర్యవేక్షకులు, ఆరోగ్య సహాయకులు వీరి జనార్ధన్ రావు, శ్రీరామయ్య, కె. వెంకటసుబ్బయ్య, సహాయక నర్సులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఐసిడిఎస్ పర్యవేక్షకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిషాసురమర్ధినిదేవి అలంకారంలో కొలనుభారతి దేవి అమ్మవారు



**కొత్తపల్లి - నంది పత్రిక :** దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు మహిళలు, యువతులు కుటుంబాలతోసహా ఎంతో భక్తిశ్రద్ధలతో చేసుకుంటున్నారు. అందులో భాగంగానే బుధవారం అశ్వీయుజ శుద్ధ నవమి రోజున కొలనుభారతి దేవి అమ్మవారు భక్తులకు మహిషాసురమర్ధిని దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తులు వారి కుటుంబాలతో సహ అమ్మవారికి పంచామ ృత సహిత పంచసూక్తములతో అభిషేకం, పుష్పార్చన, కుంకుమార్చన, మహానైవెద్యం, మహామంగళహారతి, తీర్థప్రసాదాలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ పరిసరాల్లోని సప్తశివాలయాల్లో కూడా దేవతామూర్తులకు భక్తులు విశేష పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు ఆలయ పురోహితులు సంప్రదాయానుసారంగా నిర్వహించారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చివేత



**కొత్తపల్లి - నంది పత్రిక :** ఇటివల మండలంలో భారీ వర్షాలు పడ్డాయి. దీంతో మండలంలోని నందికుంట గ్రామంలో రోడ్డుపై మోకాలి లోతు గుంతలు ఏర్పడి రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. అయితే రోడ్డు గురించి పేపర్లలో ఎన్నికథనాలు రాసిన అటు రోడ్డు భవనాల శాఖ అధికారులు, నేషనల్ హైవే అధికారులు ఎవ్వరు పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో గ్రామ సర్పంచు నిత్యలక్ష్మీదేవి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి పార్థసారథి, వైఎస్సార్సీపీ నాయకుడు నారాయణరెడ్డితో కలసి బుధవారం రోడ్డుపై ఉన్న గుంతలలో బిలుకు తొలించి పూడ్చివేయించారు. వాహనదారులకు ఇబ్బందిలేకుండా వెంటనే బిలుకును చదును చేయించారు. దీంతో వాహనదారులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడే

**అపోహలు నమ్మి కార్యకర్తలు మోసపోవద్దు**

**పార్టీ పుట్టినప్పుడు నుండి టిడిపికి సేవలందిస్తున్న నాయకుడు మీనాక్షి నాయుడు**

**ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి**

ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 1, నంది న్యూస్ : ఆదోని నియోజకవర్గం లో అపోహాలు నమ్మి కార్యకర్తలు మోసపోవద్దని, ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడే అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆరెకల్ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పింఛన్లు, రేషన్ స్మార్ట్ కార్డులు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే పార్టీ పుట్టినప్పుడు నుండి అదే పార్టీలోనే కొనసాగుతూ, అధికారం ఉన్నా లేకున్నా కార్యకర్తల కోసం నిరంతరం కష్టపడిన వ్యక్తి ఆదోని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు అని ఆయన గుర్తు చేశారు. వక్కున్నన ఆలూరు నియోజకవర్గం లో ఇన్చార్జిని మార్చినంత మాత్రాన ఆదోనిలో మారుస్తారని కొంతమంది ఊహాలో ఉంటే



అది మర్చిపోవాలని, కావాలనే కొంతమంది ఈ విధంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఇది ఎవరు కూడా నమ్మవద్దని పార్టీ టిడిపి ఇన్చార్జిగా మీనాక్షి నాయుడు కొనసాగుతారని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఎన్ని ఆర్థిక లోటు పాటులు ఉన్న సూపర్ సిక్స్ అమలు చేస్తూ ప్రజల్లో సుపరిపాలన అందిస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆయన గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతో, ఆదోని అభివృద్ధి మీనాక్షి నాయుడుతోనే సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టీజీ భరత్**



కర్నూలు, నంది పత్రిక....అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు..చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబానికి విజయాలు లభించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, మంత్రి ఆకాంక్షించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం

**టీడీపీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో చైర్మన్ ఇవి రమణ**

కల్లూరు నంది పత్రిక... ఉలిందకొండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో చైర్మన్ ఇవి రమణ బుధవారం ఉలిందకొండ గ్రామంలో పాణ్యం ఉమ్మడి జిల్లా ఆదేశాల మేరకు, ఉలిందకొండ టిడిపి సీనియర్ నాయకులు ఇవి రమణ సింగిల్ విండో చైర్మన్ క్లస్టర్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనడం జరిగినది.. ఈ కార్యక్రమంలో ఉలిందకొండ యూనిట్ కన్వీనర్స్ యుద్ధం శ్రీకాంత్,బొగ్గుల పేట్రావలి, గొల్ల విక్రమ్ కుమార్ ,బూత్ కన్వీనర్స్ షేక్ కలాం, సి.వి.రమణ, గాజుల రాజేష్ %ం% గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం-ఎమ్మెల్యే-



పాములపాడు అక్టోబర్ 1 (నంది పత్రిక):- పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు, ప్రభుత్వ అధికారులు, టిడిపి నాయకులతో కలిసి పాల్గొని, అర్హులైన లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి, నగదును పంపిణీ చేయడం జరిగింది.అనంతరం జీఎస్టీ తగ్గించడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించడం జరిగింది.అదేవిధంగా గ్రామ సచివాలయం నందు నిర్వహించిన గ్రామసభలో కొత్త రేషన్, స్మార్ట్ కార్డులను ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ %ం% మండల కన్వీనర్- మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్, ఆత్మకూరు రూరల్ సిఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, తహసిల్దార్- జి. సుభద్రమ్మ, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, వెలుగు ఏపిఎం- ఏ. ఉమామహేశ్వరి, గ్రామ నాయకులు హరినాథ్ రెడ్డి, మండల కన్వీనర్- జి.రవీంద్ర రెడ్డి, టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల.నాగరాజు, ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సి.గోవిందు, తెలుగు యువత మండల అధ్యక్షుడు-షేక్.కరీం బాషా, హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, పోలీస్ సిబ్బంది, మరియు మండల కూటమి నాయకులు, బిజెపి జిల్లా నాయకుడు చల్లా.దామోదర్ రెడ్డి, టిడిపి నాయకులు బోసపల్లి. వినయ్, నాగేశ్వర్ నాయక్, ఎన్.స్వాములు, శివ శంకర్ స్వామి, సేనా రెడ్డి, ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, లింగస్వామి, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర ప్రజానీకానికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు

**రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి ప్రథమ కర్తవ్యం**



అమరావతి చీఫ్ బ్యూరో , అక్టోబర్ 1 నంది పత్రిక విజయదశమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ విజయదశమి అనేది సత్యం, ధర్మం, న్యాయం చెడుపై సాధించే విజయానికి ప్రతీక. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, సుఖశాంతి నింపాలని మనసారా కోరుకుంటున్నాను. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమానికి ప్రధాన ప్రాధాన్యం ఇస్తూ, పంటలకు మద్దతు ధరలు కల్పించడం, రాయితీలు ఇవ్వడం, సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, విద్యుత్‌ను సమృద్ధిగా అందించడం ద్వారా రైతుల ముఖాల్లో చిరునవ్వులు తెప్పించగలిగాం. రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వానికి ప్రథమ కర్తవ్యం. గడచిన కొద్ది నెలల్లోనే రైతు బంధువులందరికీ స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఈ విజయదశమి సందర్భంలో రైతాంగం మరింత బలపడాలని, వారి శ్రమతో ఆంధ్రప్రదేశ్ సుసంపన్నంగా మారాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు.

## పిల్లలు పట్టించుకోకపోయినా రాష్ట్ర ముఖ్యమంత్రి మాకు పెద్ద మొత్తంలో పెన్షన్ అందించి అండగా నిలుస్తున్నారు.. పింఛను అందుకుంటూ కన్నీటి పర్యంతమైన వృద్ధుడు...

**నెలకు రూ.4 వేలు పింఛన్ పొందడం ద్వారా గౌరవంగా బ్రతక గలుగుతున్నాం..**

**తినడానికి, మందులకు లోటు లేకుండా ఉంది.. రాష్ట్ర ముఖ్యమంత్రికి నా వందనాలు**



భీమవరం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 1, నంది పత్రిక. ఆర్థిక ఆసరాగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు నిలుస్తున్నాయని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.బుధవారం భీమవరం ఆదర్శనగర్ కాల్జీగుంటలో డిఆర్డిఏ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లను పంపిణీ చేశారు. ఉదయాన్నే కాల్జీగుంటకు చేరుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వీధులన్నీ కలియతిరిగి లబ్ధిదారులను పలకరిస్తూ పెన్షన్లను పంపిణీ చేశారు. పెన్షన్లు పంపిణీ సందర్భంలో లబ్ధిదారులు ఆరోగ్య వివరాలు, ఏం పని చేస్తున్నారు, పిల్లలు ఏం చదువుకుంటున్నారు ఆరా తీశారు. పెన్షన్ల పంపిణీ సందర్భంలో పెన్షన్ అందుకుంటూ ఒక వృద్ధుడు కన్నీటి పర్యంతం అవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. పలుమార్లు డబ్బులను కళ్ళకి హద్దుకుంటూ పిల్లలు పట్టించుకోకపోయినా రాష్ట్ర ముఖ్యమంత్రి మాకు పెద్ద మొత్తంలో పెన్షన్ అందించి అండగా నిలుస్తున్నారని, నెలకు రూ.4 వేలు పింఛన్ పొందడం ద్వారా గౌరవంగా బ్రతక గలుగుతున్నాం. తినడానికి, మందులకు లోటు లేకుండా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రికి నా వందనాలు తెలుపుకుంటున్నాన్నారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో పింఛన్లు అందజేస్తుందని లబ్ధిదారులు ఉన్నంతలో కొంత దాచుకొని ఆర్థికంగా స్థిరంగా ఉండాలన్నారు. మహిళల ఆరోగ్యం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయని దీనిలో భాగంగా "స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" పేరిట వైద్య శిబిరాలు నిర్వహించి మహిళలు, ఆడ పిల్లలకు అన్ని వైద్య పరీక్షలను ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం వస్తువులపై విధించే జీఎస్టీ స్లాబులను తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్నదని, దీనివలన అన్ని వర్గాల ప్రజలకు ప్రతినెలా రూ. 2,500/- నుండి రూ.5 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందన్నారు. వైద్య రంగానికి జీఎస్టీ తగ్గింపు ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరిందని, కొన్ని రకాల మందులకు జీఎస్టీ నుండి పూర్తి వెసులుబాటు కల్పించిందన్నారు. ఇటువంటి సేవలు అన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని అవగాహన కల్పించారు. నేడు జిల్లా వ్యాప్తంగా 24 రకాల పింఛన్లకు సంబంధించి 2,26,127 మంది లబ్ధిదారులకు రూ.97,40,46,500 పింఛన్ల మొత్తాన్ని పంపిణీ చేయడం జరుగుచున్నదని వెల్లడించారు. పింఛన్లను పంపిణీ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఏ పి ఓ ఎం శ్రీనివాస్ ప్రసాద్, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ బి.రాంబాబు, డిఆర్డిఏ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, స్థానిక జె.ఎస్.పి నాయకుడు కొప్పినీడు బాబి, తదితరులు పాల్గొన్నారు..



## సిద్ధిదాత్రిగా చౌడేశ్వరీ అమ్మవారు



బనగానపల్లె అక్టోబర్ 1నందిపత్రిక దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నందవరం చౌడేశ్వరి అమ్మవారు 10వ రోజు బుధవారం సిద్ధిధాత్రి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ అర్చకులు ప్రాతః కాలమునుండి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.సాయంత్రం అమ్మవారి ఊరేగింపు సేవను నిర్వహించారు.నందవరం గ్రామ భక్తులు ఇతర భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి అభివృద్ధి కమిటీ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు గావించారు.

## దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తాం



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 01. (నంది పత్రిక ):ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ జి నారాయణస్వామి ని డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిఏ మస్తాన్ వలి మర్యాదపూర్వకంగా కమిటీ సభ్యులతో కలసి డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను, కర్నూలు ఉమ్మడి జిల్లాలో ఉన్న దివ్యాంగుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగినది. దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగినది. డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వికలాంగుల చట్టం 2016 సెక్షన్ 51(2) గుర్తింపు పొందిన సర్టిఫికెట్ ను కర్నూలు ఉమ్మడి జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రయిస్ ఫాతిమా దివ్యాంగులకు సేవలు అందించుటకు కేటాయించడం జరిగినది. ఆ సర్టిఫికెట్ను వికలాంగుల సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ జి నారాయణస్వామి చేతుల మీదుగా కమిటీ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్. డిజేబుల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జహీరుద్దీన్, సమాజ సేవకులు నారాయణ . నంద్యాల జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమెన్ వింగ్ చైర్మన్ వహీదా , సభ్యులు ఎల్లయ్య, వినోద్ పాల్గొన్నారు.

## టిడిపి నాయకులకు ఘన సన్మానం:-



పాములపాడు అక్టోబర్ 1 (నంది పత్రిక):- పాములపాడు మండల బిసి సెల్ అధ్యక్షుడిగా వేంపెంట గ్రామానికి చెందిన కంభం.మోహన్ గౌడ్ ను ఎంపిక చేసినందుకు ఆయన, గ్రామ నాయకులతో కలిసి నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్- మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే- గిత్త.జయసూర్య, మరియు మండల కన్వీనర్-జి.రవీంద్రారెడ్డి లకు శాలువాలు కప్పి, పూల బొకేలు చేతికి అందించి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాములపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన కంభం.మోహన్ గౌడ్ మాట్లాడుతూ మొదటినుండి తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం విశేష కృషి చేసినందుకు నాకు ఈ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఐటీ %ం% విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నందికొట్కూరు నియోజకవర్గం ఇంచార్జ్ గౌరు.వెంకట్ రెడ్డి, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి లకు, పాములపాడు మండల నాయకులకు, వేంపెంట గ్రామ నాయకులకు, ప్రజలకు తెలుగుదేశం పార్టీ పాములపాడు మండల నూతన బీసీ సెల్ అధ్యక్షుడు-కంభం. మోహన్ గౌడ్ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, పాములపాడు మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, పాములపాడు మండలం నాయకులు హరినాథ్ రెడ్డి, వేంపెంట గ్రామ నాయకులు సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు-విక్రమ్ గౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు- సోముల నాయక్, ఆదిరెడ్డి, బేసిన్ బాబు, ధర్మావరం.మల్లేష్, శంకరాములు నాయక్, గంటా.మధు సుధాకర్, చాకలి.వెంకటసుబ్బయ్య, చిన్న దర్గయ్య, జనార్దన్ నాయక్, నాగరాజు, రామసుబ్బయ్య, ఇస్మాల లింగస్వామి, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను గడువు లోపు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి**



కర్నూలు, నంది పత్రిక.....ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి తెలిపారు..బుధవారం కలెక్టర్ ఛాంబర్ నుండి హౌసింగ్ అంశం పై మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి లక్ష్య సాధన లో గోనెగండ్ల, పత్తికొండ, ఆలూరు, ఆదోని, ఓర్వకల్లు మండలాలలో పురోగతి తక్కువగా ఉందన్నారు.. సంబంధిత మండలాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారం రోజులలో పురోగతి తీసుకొని రావాలన్నారు.. అదే విధంగా రూఫ్ లెవెల్ స్థాయిలో ఉన్న ఇళ్లను రూఫ్ కాస్ట్ కి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు.... అదే విధంగా జిల్లాలో మార్చి 26 వ తేది లోపు పూర్తి చేయాల్సిన 24 వేల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి వారపు లక్ష్యాలను నిర్దేశించి, అందుకు సంబంధించిన పురోగతి నివేదికలు పంపాలని కలెక్టర్ హౌసింగ్ పిడి ని ఆదేశించారు...ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి చేసిన ముందస్తు చెల్లింపులు, అదనపు సహాయం పై ప్రత్యేక దృష్టి సారించి పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ హౌసింగ్ పిడి ని ఆదేశించారు... ఆప్షన్ 3 ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి కాంట్రాక్టర్ లు ఎవరైనా ఇళ్ల నిర్మాణాలు మొదలు పెట్టకపోతే వారికి నోటీస్ లు జారీ చేసి వెంటనే ఇళ్ల నిర్మాణాలు మొదలు పెట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు..వీడియో కాన్ఫరెన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్, హౌసింగ్ పిడి చిరంజీవి, ద్వామా పిడి వెంకటరమణయ్య, డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## పారిశుద్ధ్య పనులు పక్కాగా చేపట్టండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 1 నంది పత్రిక నగరంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు పక్కాగా చేపట్టాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని బైరాగిపట్టెడ, భగత్ సింగ్ కాలని, హథీరాంజి కాలని తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. చెత్త సేకరణ వాహనం నిత్యం వస్తోందా, మీరు చెత్త ఎలా ఇస్తున్నారు, డ్రైనేజీ కాలువలు శుభ్రం చేస్తున్నారా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి నిత్యం ఒక సమయం ప్రకారం చెత్త వాహనం ఇంటింటి చెత్త సేకరణకు వెళ్ళేలా చూడాలని సనాటు. తడి, పొడి, ప్రమాదకర చెత్త వేర్వేరుగా ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉండనే ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి. ఈ. మహేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి మధు, ఫైర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, శానిటరి సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో నూతన బ్లడ్ బ్యాంక్ ప్రారంభం...







**అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు బ్లడ్ బ్యాంక్ ను అందుబాటులోనికి తీసుకొచ్చాం.. స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు ప్రారంభం. ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసంలో భాగంగా సీమంతాలు, అన్నప్రాసన నిర్వహణ... మహిళలు, ఆడపిల్లలను ఆరోగ్యంగా ఉంచే లక్ష్యంతో మెడికల్ క్యాంపుల ద్వారా పరీక్షలు నిర్వహణ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి. శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్**

తాడేపల్లిగూడెం చీఫ్ బ్యూరో అక్టోబర్ 1 నంది పత్రిక

అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో విలువైనదని, రక్త నిధిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన బ్లడ్ బ్యాంకు ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా ప్రారంభించారు. తొలుత రక్తదానం చేస్తున్న పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అనుకోని ప్రమాదాలు ఎదురైనప్పుడు ప్రాణాలను కాపాడేందుకు రక్తం ఎంత విలువైనదన్నారు. రక్తం తయారు చేయలేనిదని, రక్తం సేకరణ ద్వారానే సాధ్యం అన్నారు. ఆసుపత్రికి వేలాదిమంది పేదలు ప్రతిరోజు వైద్యం నిమిత్తం వస్తారని అవసరమైన వారికి రక్తాన్ని ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ లేని కారణంగా బయట నుండి తెప్పించి వినియోగించాల్సి ఉండేదని, దీని వలన కాలయాపన కూడా జరిగేదన్నారు. రక్తాన్ని అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో ఇది రెండవ బ్లడ్ బ్యాంక్ అని, ఏరియా ఆసుపత్రికి సొంతంగా బ్లడ్ బ్యాంకు ను సమకూర్చుకోవడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు. తాడేపల్లిగూడెం నేషనల్ హైవే పరిధిలో ప్రమాదాలకు గురైన సందర్భంలో అత్యవసరంగా రక్తం అవసరం అవుతుందని, నేడు ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆ సమస్య తీరిందన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడే సూత్రధారులు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్‌లి కార్యక్రమంలో భాగంగా ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రభుత్వ విప్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంపు ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి చికిత్సను, మందులను అందజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు ముందస్తు పరీక్షల ద్వారా అనారోగ్యం నుండి తమని తమరు కాపాడుకోవచ్చునని ఈ సందర్భంగా వెల్లడించారు. ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలలో సందర్భంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటుచేసిన పౌష్టికాహార వస్తువుల ప్రదర్శనను తిలకించారు. తల్లి, బిడ్డలకు బాలామృతాన్ని సక్రమంగా అందజేయడంతో పాటు, పౌష్టికాహారం వలన కలిగే ప్రయోజనాలను వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంలో గర్భవతులకు సీమంతాలను నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. చివరిగా రాష్ట్రీయ పోషణ మాసం – 2025 సెల్ఫీపాయింట్ వద్ద జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్, డిఎంహెచ్ఓ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సెల్ఫీ దిగడం ద్వారా ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ డాక్టర్ జి.గీతా బాయి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ, ఐసిడిఎస్ పి.డి డి.శ్రీలక్ష్మి, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.రవిపాల్, సిడిపిఓ టి.ఎల్ సరస్వతి, స్థానిక జె.ఎస్.పి నాయకుడు వర్తనపల్లి కాశీ, టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆసుపు స్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు సుబ్బరాజు, తాతాజీ, శ్రీను, రఘు, ఆసుపత్రి వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సత్యం, అహింసలతో స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు మహాత్మా గాంధీ



ప్రతి సంవత్సరం అక్టోబర్ 2 వ తేదీన యావత్ భారతదేశం గర్వంగా గాంధీ జయంతిని జరుపుకుంటుంది. ఈ రోజున జాతిపిత, మహాత్మా గాంధీ గారికి నివాళులర్పిస్తూ, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను స్మరించుకుంటాం. భారత స్వాతంత్ర్య సంగ్రామానికి గాంధీజీ అందించిన నాయకత్వం, ఆయన అనుసరించిన సత్యం, అహింస మార్గాలు చరిత్రలో సువరా?క్షరాలతో లిఖించదగినవి. గాంధీజీ ఒక వ్యక్తి కాదు, ఒక యుగం. ఆయన జీవితమే ఒక సందేశం. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869, అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్లో జన్మించారు. ఆయన ప్రాథమిక విద్యను అక్కడే పూర్తి చేసి, ఉన్నత న్యాయ విద్య కోసం ఇంగ్లాండ్‌కు వెళ్లారు. అక్కడ బారిస్టర్‌గా చదువు పూర్తి చేసిన తర్వాత, 1893లో ఒక వ్యాపార కేసు నిమిత్తం దక్షిణాఫ్రికాకు వెళ్లారు. ఈ ప్రయాణమే ఆయన జీవితంలో ఒక కీలక మలుపు. దక్షిణాఫ్రికాలో తెల్లవారి జాతి వివక్షతను స్వయంగా ఎదుర్కొన్న గాంధీజీ, ఆ అణచివేతకు వ్యతిరేకంగా పోరాడాలని నిర?యించుకున్నారు. ఈ సమయంలోనే ఆయన ప్రపంచానికి సత్యాగ్రహం (సత్యాన్ని, అహింసను ఆయుధాలుగా చేసుకుని చేసే పోరాటం) అనే నూతన పోరాట విధానాన్ని పరిచయం చేశారు. సుమారు 21 సంవత్సరాలు పోరాడి అక్కడి భారతీయులకు హక్కులు సాధించిపెట్టారు. 1915లో భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత, గాంధీజీ భారత జాతీయోద్యమానికి నాయకత్వం వహించారు. 1919 నుంచి 1947 వరకు ఉన్న కాలాన్ని గాంధీ యుగంగా పరిగణించడానికి కారణం, ఆయన నాయకత్వంలోనే స్వాతంత్ర్య పోరాటం ఒక జన ఉద్యమంగా మారింది. మొదట 1917లో బీహార్‌లోని చంపారన్ రైతుల సమస్యలను పరిష్కరించిన ఆయన, తరువాత బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక శక్తివంతమైన ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ముఖ్యంగా, సహాయ నిరాకరణ ఉద్యమం (1920) ద్వారా విదేశీ వస్తువులను, ప్రభుత్వ సంస్థలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. 1930లో ఉప్పు పన్నుకు వ్యతిరేకంగా ఆయన చేసిన చారిత్రక దండి సత్యాగ్రహం, లక్షలాది మంది ప్రజలను స్వాతంత్ర్య పోరాటంలోకి ఉప్పెనలా తీసుకొచ్చింది. ఈ అహింసా మార్గం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ తీసుకున్న నిర?యాలలో అత్యంత కీలకమైంది క్విట్ ఇండియా ఉద్యమం (1942). "బ్రిటిష్ వారు భారతదేశాన్ని విడిచి వెళ్లిపోవాలి" అనే నినాదంతో ఆయన "చేయండి లేదా చావండి (%జఱ శీతీ ణఱవ%)" అనే పిలుపునిచ్చారు. ఈ ఉద్యమం బ్రిటిష్ పాలకుల గుండెల్లో వణుకు పుట్టించింది. గాంధీజీ కేవలం రాజకీయ నాయకుడిగానే కాక, గొప్ప సామాజిక సంస్కర్తగా కూడా పనిచేశారు. ఆయన అంటరానితనాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు, హరిజనోద్ధరణకు పాటుపడ్డారు మరియు దేశ ప్రజలందరికీ స్వయం-సమృద్ధిని, స్వదేశీ వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించారు. చివరకు, 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంలో ఆయన నాయకత్వం, అహింసా మార్గం చిరస్మరణీయమైన పాత్ర పోషించాయి. 1948 జనవరి 30న నాథూరామ్ గాడ్సే చేతిలో హత్యకు గురైనప్పటికీ, మహాత్మా గాంధీ ఆశయాలు, సిద్ధాంతాలు నేటికీ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఆయన్ని భారత జాతిపితగా, ప్రపంచ మానవాళికి స్ఫూర్తిగా భావిస్తాం. గాంధీ జయంతి సందర్భంగా, ఆయన ఆశించిన శాంతి, సామరస్యం, స్వచ్ఛత మరియు గ్రామ స్వరాజ్యం అనే ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలి.

నంది పత్రిక పాఠకులకు గాంధీ జయంతి శుభాకాంక్షలు

పెరుమళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

## నెల నెల పొందుతున్న పెన్షన్ మొత్తంలో కొంత సొమ్మును దాచుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



తాడేపల్లిగూడెం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 1,నంది పత్రిక అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక పింఛన్లను అందజేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు బుధవారం తాడేపల్లిగూడెం వినాయక నగర్ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్లను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంలో వారి ఆరోగ్య స్థితిగతులను, పిల్లల చదువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం స్వస్థనారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులను మహిళలు, ఆడపిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నెల నెల పొందుచున్న పెన్షన్ మొత్తంలో కొంత సొమ్మును దాచుకోవాలని, ఆర్థిక అవసరాలకు ఆసరాగా ఉంటుందని సూచించారు. అనంతరం వినాయక నగర్ లో స్వచ్ఛతోహి సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ తాడేపల్లిగూడెం పేరిట పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.తదుపరి తాలూకా ఆఫీస్ వద్ద క్యాంటీన్ వద్ద పింక్ టాయిలెట్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ శంకుస్థాపన చేశారు. బస్టాండ్ వెనుక భాగంలో సుమారు 7 ఎకరాలు విస్తీర?లో ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, ఇంచార్జ్ తహసిల్దార్ ఏ.కాశీ కృష్ణ ? , స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు వల్ల పేద మధ్యతరగతి రైతుల సంక్షేమానికి దోహదపడతాయి





### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

తాడేపల్లిగూడెం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 1, నంది పత్రిక

రైతు బాగుంటేనే జిల్లా, రాష్ట్రం, దేశం బాగుంటాయని, రైతుకు బాసటగా నిలిచేందుకు జిఎస్టీ స్లాబులను మదింపు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం తాడేపల్లిగూడెం ఎన్టీఆర్ సర్కిల్ నందు సూపర్ జీఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా వాణిజ్య పన్నులు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జీఎస్టీ నోడల్ అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి ప్రారంభించి, తిలకించారు. జిఎస్టి తగ్గింపుకు ముందు తర్వాత రైతులకు కలిగిన ఆర్థిక ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిఎస్టి సవరించిన రేట్లు సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి వచ్చాయని, పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు, రైతుల సంక్షేమానికి దోహదపడుతుందన్నారు. జీఎస్టీ స్లాబులు తగ్గింపుతో వివిధ వస్తువులు, సేవల తగ్గడం వలన కలిగే ప్రయోజనాల గురించి లబ్ధిదారుల్లో అవగాహన పెంచడానికి ఒక నెల రోజులు పాటు ప్రచారాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ లో భాగంగా, వ్యవసాయ రంగం, వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రయోజనాలను వివరిస్తూ.. ట్రాక్టర్లకు జిఎస్టి 12% నుంచి 5% కు తగ్గినది మరియు ట్రాక్టర్ విడిభాగాలు, టైర్లు, హైడ్రాలిక్ పంపుల పన్ను 18% నుంచి 5% కు తగ్గించడం. ఎరువుల ముడి పదార్థాలపై 18% నుంచి 5 % వరకు, బయో -పురుగు మందులు మరియు సూక్ష్మ పోషకాలపై 12 % నుంచి 5% వరకు తగ్గాయన్నారు. సౌర శక్తితో నడిచే పరికరాల మీద కూడా 12 % నుంచి 5% నికి తగ్గించడం జరిగిందని, స్ప్రింక్లర్లు, బిందు సేద్యం (డ్రిప్), కంపోస్ట్ యంత్రాలపై జిఎస్టి 5 % కి తగ్గించడం జరిగిందన్నారు. క్షీర పరిశ్రమలో పాలు మరియు చీజ్ పై జీఎస్టీ లేదని, వెన్న మరియు నెయ్యి మీద 12 % నుంచి 5 % వరకు జీఎస్టీ ని తగ్గించడం జరిగిందన్నారు. ఆహార శుద్ధి పరిశ్రమలో తయారుచేసిన, నిలవ చేసిన కూరగాయలు, పండ్లు, గింజలపై 12 శాతం నుంచి 5% వరకు తగ్గిందని, ఆక్వాకల్చర్ మరియు తేనెటీగల పెంపకం, చేపల ఉత్పత్తులపై 12 % నుంచి 5 % శాతంకి జిఎస్టి తగ్గించబడినదని తెలిపారు. సహజ సిద్ధమైన తేనెపై జిఎస్టి తగ్గించడం వల్ల తేనెటీగల పెంపకం చేసే వారికి ప్రయోజనం కలుగుతుందన్నారు. జిఎస్టీ తగ్గించడం కారణంగా రైతులు వ్యవసాయ పనిముట్లు మరియు వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ధరకే పొందగలుగుతారన్నారు. దీని ఫలితంగా వ్యవసాయ ఖర్చులు తగ్గి, అధిక దిగుబడిని సాధించడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత, గ్రామీణ ఆదాయం, ఆహార భద్రత మెరుగుపడతాయని తెలిపారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిఎస్టి స్లాబులు తగ్గింపు కారణంగా రాష్ట్ర ప్రభుత్వం కొట్లాది రూపాయల ఆదాయాన్ని కోల్పోయినప్పటికీ రైతులకు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందనే ధ్యేయంతో మన ముఖ్యమంత్రి నిర?యం తీసుకోవడం జరిగింది అన్నారు. అన్ని వర్గాల ప్రజలు, రైతులు జీఎస్టీ ఆర్థిక ఫలాలను పొంది, ఆర్థికంగా లాభపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జీఎస్టీ మోడల్ అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఏలూరు డివిజన్ వాణిజ్య పన్నుల డిప్యూటీ కమిషనర్ కెపి శైలజ శ్రీ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, వాణిజ్య పన్నుల శాఖ భీమవరం, తణుకు సర్కిల్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్లు వి.కేదారేశ్వర రావు, కె.వి.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ఇన్చార్జి తహసీల్దార్ ఎ.కాశీ కృష్ణ?, భవన నిర్మాణ శాఖ చైర్మన్ వలవల బాబ్జి, భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశీ, పుల్లా బాబి, ముత్యాల ఆంజనేయులు, ఆకాశపు స్వామి, అధికారులతో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు





## ఎమ్మిగనూరు రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన చిరంజీవి




ఎమ్మిగనూర్ అక్టోబర్ 01,(నంది పత్రిక): ఎమ్మిగనూరు గ్రామీణ నూతన సీఐగా ఎస్.చిరంజీవి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ సీఐగా పని చేసిన మధుసూదన రావు డీఎస్పీగా ప్రమోషన్ పై వెళ్లారు.ఆయన స్థానంలో చిరంజీవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలను కాపాడుతానని తెలిపారు.సీఐకు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# చేతులు జోడించి అడుగుతున్న ఇంటింటికి వెళ్లి పింఛన్ ఇవ్వండి







**అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ పథకాలు**

**కష్టపడిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది**

**మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు**

**ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 1, నంది న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న సచివాలయం ఉద్యోగస్తులు అందరికీ కూడా చేతులు జోడించి అడుగుతున్న అర్హులైన పింఛన్దారుల వారి ఇంటికి వెళ్లి ప్రతి నెల కూడా ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు కోరారు. బుధవారం మండల పరిధిలోని ఆరెకల్ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన పింఛన్ల మరియు రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్ర రాష్ట్ర సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ధర్మవరం సుబ్బారెడ్డి, దేవేంద్రప్పలు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లెక్కలేనంత అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పట్టిస్తే, విజన్ ఉన్న మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దాని దారిలో పెట్టారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రతి కార్యకర్త క ృషి చేయాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ రేషన్ కార్డు వల్ల ఇతర రాష్ట్రాలకు వలస వెళితే పక్కన ఆంధ్ర బార్డర్ ఉన్నా కూడా అక్కడికి వెళ్లి కార్డు చూపించిన రేషన్ గానీ పింఛన్ గాని తీసుకునే విధంగా చేపట్టిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వారు పేర్కొన్నారు. ప్రజలు ఎక్కడ కూడా ఇబ్బందులు పడకూడదని అహర్నిశలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క ృషి చేస్తున్నారని తెలిపారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి కూడా పార్టీ అధిష్టానం గుర్తించి వారికి తగిన న్యాయం చేస్తుందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా జీఎస్టీ తగ్గింపు ద్వారా రైతులకు వ్యవసాయ యంత్రాలపై భారీగా రేట్లు తగ్గింపు ఉంటుందని వారు తెలిపారు. అనంతరం వారు పింఛన్దారులకు పింఛన్లను, రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు మారుతి నాయుడు, వెంకటేష్ చౌదరి, టిడిపి మండల అధ్యక్షులు శివప్ప, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, అప్సర్ భాష, సలకలకొండ టిడిపి నాయకులు ప్రతాపరెడ్డి, నెట్టేకల్ టిడిపి నాయకులు మహేష్ యాదవ్, కపటి టీడీపీ నాయకులు బాలస్వామి, శివకుమార్, జీవన్ తదితర టిడిపి నాయకులు, సచివాలయం సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.



# అహోబిలం క్షేత్రంలో నేటి నుండి శ్రీవారి పవిత్ర ఉత్సవాలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 1 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ఈనెల 2 నుండి,11 వరకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పవిత్రోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ప్రధానార్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. అహోబిలం 46వ పీఠాధిపతి శ్రీ వన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి వారి ఆధ్వర్యంలో ఏడాది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎగువ అహోబిలంలో 2 నుండి 5 వరకు, దిగువ అహోబిలంలో 6 నుండి 11 వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు. 2 న అనుజ్ఞ విశ్వక్సేన ఆరాధన, మ ృత్సంగ్రహణం, యాగశాల ప్రవేశం, సోమ కుంభ స్థాపనం, అంకురార్పణం తిరుమంజనం ఆదివాస హోమం, 3 న విశ్వ రూపం, నవ కలశ తిరుమంజనం, ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలు ఉంటాయన్నారు . ఈనెల 11న కుంభ ప్రోక్షణ కార్యక్రమంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయని ప్రధానార్చకులు వేణుగోపాల స్వామి తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని భగవంతుని క ృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఈ నెల 15 వ తేదీ వరకు రేషన్ షాప్ డీలర్ ల ద్వారా, 16 వ తేదీ నుండి సచివాలయ ఉద్యోగుల ద్వారా స్మార్ట్ రేషన్ కార్డులను పొందవచ్చు

**నగరంలోని బుధవారపేట లో ఎఫ్. పి.షాపులను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య**



**కర్నూలు, నంది పత్రిక.....** ఈ నెల 15 వ తేదీ వరకు రేషన్ షాప్ డీలర్ ల ద్వారా స్మార్ట్ రేషన్ కార్డులను పొందవచ్చని, 16 వ తేదీ తర్వాత సచివాలయ ఉద్యోగుల ద్వారా స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేయబడతాయని జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య తెలిపారు. బుధవారం నగరంలోని బుధవారపేట లో 1382073, 1382075 ఎఫ్. పి.షాపులను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేసి రేషన్ పంపిణీ ని పరిశీలించారు. అనంతరం వినియోగదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ పి షాపుల ద్వారా వినియోగదారులకు రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డులు ఉచితంగా పంపిణీ చేయాలని, ఎవరైనా డీలర్లు డబ్బులు అడిగితే కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి జిఎస్టి ద్వారా 8 వేల కోట్ల రూపాయలు ప్రతి ఏటా నష్టం, ప్రజలకు 8 వేల కోట్ల రూపాయలు ప్రయోజనం ప్రజా ప్రభుత్వం కోరుకున్నది ఇదే




**ప్రతి కుటుంబానికి నెలకు రూ 3 వేలు నుండి రూ 10 వేలు రూపాయలు వరకు ఆదా. సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ ద్వారా రైతులకు మరింత లాభసాటి వ్యవసాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెట్టింపు ప్రయోజనాలను అందిస్తూ రైతులకు, ప్రజలకు కొండంత అండగా నిలిచాయి**

**ఏలూరు/( ఆగిరిపల్లి),చీఫ్ బ్యూరో అక్టోబరు 01నంది పత్రిక:** ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం – బుద్ధగూడెం కాలనీ నుండి బుధవారం జిఎస్టి తగ్గింపుతో వ్యవసాయ రంగంలో చేకూరిన ప్రయోజనాన్ని అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సుమారు 70 ట్రాక్టర్ల ర్యాలీ ప్రారంభించి, స్వయంగా ట్రాక్టరు నడిపిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అదే ట్రాక్టరుపై కూర్చుని రైతులకు, ప్రజలకు అవగాహన, స్ఫూర్తిని కలిగించారు. ఈ ర్యాలీ గ్రామ సచివాలయం వరకు చేరింది. అనంతరం సచివాలయం వద్ద జిఎస్టి తగ్గింపుతో కలిగే ప్రయోజనాలపై ట్రాక్టర్లు, వ్యవసాయ వివిధ రకాలు పరికరాలు, ఫోటో ఎగ్జిబిషన్ మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పరిశీలించి, రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ రంగంలో చేకూరిన ప్రయోజనాలపై అవగాహన కలిగించేందుకు పెద్ద ఎత్తున ట్రాక్టర్ల ర్యాలీని, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామన్నారు. గత నెల సెప్టెంబరు 22 నుండి కొత్త జీఎస్టీ స్లాబులు అమల్లోకి వచ్చాయని, భారత ప్రధాని ఆగస్టు15వ తేదీన ఎర్రకోట నుండి జీఎస్టీ ఫలాలను ప్రకటించడం జరిగిందన్నారు. 2047 నాటికి భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి అవుతుందని అన్నారు. అప్పటికి తలసరి ఆదాయం రూ 52 లక్షలు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈదిశగా ప్రణాళికలు, ప్రజా పాలన చేస్తున్నారని అన్నారు. అప్పుడు చంద్రబాబు విజన్ 2020 అంటే కొంతమంది హేళన చేశారని, ఇదే స్ఫూర్తి గొప్ప మలుపు తిప్పబోతుందని అన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా వినియోగదారులకు చేకూరుతున్న ప్రయోజనాలను తెలియచెప్పేందుకు దసరా నుండి దీపావళి వరకు జీఎస్టీ ప్రచారాన్ని దేశవ్యాప్తంగా నెల రోజులు చేపట్టడం జరుగుతుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలు రైతాంగానికి భారీ ప్రయోగాన్ని చేకూర్చేందుకు ఆలోచన చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా అమలు చేసేందుకు వ్యవసాయ అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు, పనిముట్లపై 18 శాతం, 12 శాతం స్లాబులను సవరిస్తూ ఒకే ఒక్క స్లాబ్ గా ఐదు శాతం జీఎస్టీ కి తగ్గించడం జరిగింది అన్నారు. కొన్నింటికి జీరో శాతం జీఎస్టీ కి పరిమితం చేయడం శుభపరిణామం అన్నారు. దేశం, రాష్ట్రం ప్రయోజనాలు కోసం నిరంతరం ఆలోచన చేస్తూ, మంచి పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వాలను ఆదరించి, ఆశీస్సులు అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ తో రైతులు, ప్రజలు కొనుగోలు చేసిన వస్తువుల్లో ధరలు తగ్గి కుటుంబానికి మరికొంత ఆదాయం పెరుగుతుందని అన్నారు. జిఎస్టి ద్వారా రేట్లు ఏ మేరకు తగ్గాయో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని, 30 రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని రైతులు ప్రజలు మరింత అవగాహన పెంపొందించుకుని జీఎస్టీ ఫలాలు అందుకోవాలని సూచించారు. ఇకనుండి కొనబోయే వస్తువులను, గతంలో కొన్న వస్తువులను బేరీజు వేసుకుంటే మనకు ఎంత ఆదా అయిందో అర్థం అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రతి ఏటా నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ప్రజలకు ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రతి కుటుంబానికి నెలకు 3 వేల నుండి 10 వేల రూపాయల వరకు ఆదా అవుతుందని ఇది శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా వ్యవసాయ జెడి షేక్ హబీబ్ భాషా, జిల్లా పరిషత్తు సిఇవో యం.శ్రీహరి, యంపిడివో బి.భార్గవి, డిప్యూటీ తహశీల్దారు జి.పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# కాలరాత్రికి 16 సంవత్సరాలు





**పాములపాడు అక్టోబర్ 1 (నంది పత్రిక)–:** 2009 అక్టోబర్ 1–3 తేదీలలో కర్నూలులో భారీ వర్షాలు పడిన కారణంగా హంద్రీ, తుంగభద్ర నదుల వరదలు తీవ్రంగా వచ్చాయి. అక్టోబర్ 2న రాత్రి నుంచి భారీ వరదల కారణంగా కర్నూలు పట్టణంలోని వెనుక ప్రాంతాలు మరియు కొన్ని వందల ఇళ్ళు నీటిలో మునిగిపోయాయి. సుంకేసుల జలాశయం కట్టలు పగిలి, శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కూడా కర్నూలు పట్టణాన్ని ముంచెత్తింది. ఈ వరదల కారణంగా 65 వేల మంది ప్రజలు శిబిరాలలో నిరాశ్రయులయ్యారు, 50కి చేరువగా ప్రాణాలు పోయాయి. బురద చేరడంతో ఇండ్లలో వస్తువులు నష్టం వైపు గలిగి, విద్యుత్, నీటి సరఫరా నిలిచిపోయింది. రోడ్డులపై చనిపోవు పశువుల దుర్గంధంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ఈ వరదలను కర్నూలు చరిత్రలో చంద్రరాత్రి వంటిది అని పిలుస్తున్నారు. ఈ వరదల కారణంగా పట్టణం వేలాది కోట్ల రూపాయల ఆస్తి నష్టం తలుచుకుంది మరియు కోలుకోవడానికి సుదీరె సమయం పట్టింది.ప్రధాన కారణాలుగా:అక్టోబర్ 2009లో భారీగా కురిసిన వర్షాలు,కరా?టకలోని తుంగభద్ర జలాశయానికి భారీగా చేరిన నీరు,శ్రీశైలం జలాశయ బ్యాక్ వాటర్ సమస్య,సుంకేసుల జలాశయం కట్టల పగులు, ఇవి కలిసి విపరీత వరదలకు దారితీయాయి.ఈ వరదల వల్ల పట్టణం ముంపు, ప్రజల ప్రాణ నష్టం, భారీ ఆస్తి నష్టం మరియు హ్యూమనిటేరియన్ కష్టాలు ఎదుర్కొంది. అప్పుడు రక్షణ గోడ నిర్మాణం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అప్పటి తర్వాత కూడా పూర్తి ఏర్పాట్లు జరగకుండా అనుకూల పరిష్కారం కాలేదు. దీంతో, ప్రస్తుతానికి కూడా భారీ వర్షాలు పడితే కర్నూలు పట్టణంలో వరదల భయం ఉనికి ఉంది పాములపాడు మండలంలో గల రుద్రవరం క ృష?రావుపేట చెలిమిల్ల పాములపాడు వేంపెంట తదితర గ్రామాలు వరద ప్రభావానికి గురై అనేక విధాలుగా నష్టపోయినట్లు ఆయా గ్రామ ప్రజలు మండల ప్రజలు తెలిపారు రాయలసీమ ప్రాంతానికి సాగు తాగునీరు అందించే ప్రధాన వనరులు శ్రీశైలం కుడి కాలువ కేసీ కెనాల్ బానకచర్ల హెడ్ రెగ్యులేటర్ ప్రాంతాలు తీవ్రంగా వరద ప్రభావానికి వరదలు కొట్టుకుపోయాయి వరదల సంభవించి ఏళ్ళు గడిచినప్పటికీ అప్పటి పరిస్థితులను తలుచుకుంటేనే ప్రజలలో ఇప్పటికీ భయమే





# జీఎస్టీ తగ్గింపుతో ధరల భారం తగ్గుతుంది

**-రాష్ట్ర మైనారిటీ కార్పోరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలానా**




**కొత్తపల్లి– నంది పత్రిక :** జీఎస్టీ తగ్గించడంతో వివిధ రకాల వస్తులు, యంత్రాలు, పరికరాలపై ధరలభారం తగ్గుతుందని రాష్ట్ర మైనారిటీ కార్పోరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలానా అన్నారు. బుధవారం మండలంలోని ముసలిమడుగు గ్రామంలో సర్పంచు జమిలాబితోకలసిజీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల పేద, మధ్యతరగతి వారికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. అనంతరం సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందించారు.

# జీఎస్టీ తగ్గింపు సంస్కరణలో అవగాహన కార్యక్రమం



**ఆదోని ప్రతినిధి,అక్టోబర్ 1, నంది న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గడిచిన వారం రోజుల నుండి వివిధ శాఖల ద్వారా ప్రజలకు జీఎస్టీ తగ్గింపు సంస్కరణలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి బివిజి.సుధాకర్ తెలిపారు. బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో జీఎస్టీ తగ్గింపు సంస్కరణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద తుంబలం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమాలు ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బివిజి.సుధాకర్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు వ్యవసాయ రంగానికి ఎంతో ఊరటం ఇచ్చాయని తెలియజేశారు.వ్యవసాయ రంగంలో ట్రాక్టర్ మరియు వ్యవసాయ యంత్రాలపై 12శాతం మరియు 18శాతం పన్నును 5 శాతంకు తగ్గించడం రైతులకు పెద్ద వరంగా నిలిచిందన్నారు. ఉద్యాన శాఖ అధికారి రఘువరన్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా అందించే స్ప్రింక్లర్స్ మరియు డ్రిప్పు పరికరాలపై కూడా జీఎస్టీ తగ్గింపు వర్తిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా వరలక్ష్మి, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ మరియు శ్రీ రమణారెడ్డి, కమర్షియల్ టాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ అన్ని రకాల వినియోగ వస్తువులపై తగ్గిన జీఎస్టీ గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, సతీష్, ఎంఐఏఓ , సౌమ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు, వెంకటేష్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ నాయకులు గురురాజ్ దేశాయి పుట్టినరోజు వేడుకలు



**ఎమ్మిగనూరు అక్టోబర్ 1,(నంది పత్రిక)** నందవరం భారతీయ జనతా పార్టీ నాయకులు,ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ సంకల్ప్ కర్నూల్ జిల్లా కో కన్వీనర్ గురురాజ్ దేశాయి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.మండల కేంద్రమైన నందవరంలో బాణా సంచి కాల్చి భారీ కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు,అభిమానులు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు,కార్యకర్తలకు,ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కార్యదర్శి దయ సాగర్,19 వార్డు ఇంచార్జ్,భాస్కర్ శిల్పి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బి ఎలా నారాయణ,గాజులు సురేంద్ర,ఖాసీం నాయుడు,లోకేష్,నాగలదిన్నె భీమేష్,మాజీ సర్పంచ్ రామన్న గౌడ్,దేశాయి యూత్ సభ్యులు కాసీం,తోట పాండు,కె.శివ,మైనారిటీ నాయకులు అబ్దుల్లా,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపిన వారి లో ఉన్నారు.

# రావణవధ ఏర్పాట్ల పరిశీలన.






**కేసముద్రం, అక్టోబర్ 01(నంది పత్రిక):** కేసముద్రం స్టేషన్ లోని బాలికల హాస్టల్ దగ్గర నిర్వహించనున్న రావణ వధ ఏర్పాట్లను గ్రామ పుర ప్రముఖులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పరిశీలించారు. అనంతరం తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ వ్యాపారులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# నిమ్మకాయ మీద జగన్మాత చిత్రాలు

**-ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్**



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 01. (నంది పత్రిక ):** దసరా పర్వదినం సందర్భంగా నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ నిమ్మకాయ మీద రెండు అమ్మవారి చిత్రాలు వేశారు. ఈ చిత్రం లో దుర్గాదేవి మహిషాసురుని వధించిన తర్వాత శాంతించి చిరునవ్వు తో భక్తులకు దీవిస్తున్నట్లు, రెండో చిత్రంలో అమ్మ వారిని జగన్మాత రూపంలో ఉన్నట్టు వేశారు. ఈ చిత్రాన్ని అరగంట సమయంలో మైక్రో బ్రష్ ద్వారా వేశానని తెలిపారు..ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ ప్రతి దసరా పండుగకు అమ్మ వారి చిత్రాలు వేస్తాను. ఈ సారి నిమ్మకాయ పై వేసాను. దుర్గా మాత కు నిమ్మకాయల హారం ఎంతో ఇష్టం. అందుకే భక్తులు అమ్మ వారికి నిమ్మకాయల దండ వేస్తారు. అమ్మ వారి దగ్గర వుండే నిమ్మకాయలను ఇంట్లో పెట్టుకుంటే శుభం కలుగుతుందని అంటారు. దుష్టశక్తులను దూరం చేసి రక్షణ ఇస్తుందని అంటారు. అమ్మ వారికి ఇష్టమైన నిమ్మకాయ మీద అమ్మ వారి చిత్రాలు వేసాను. అందరికి ఆ చల్లని తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. అందరికి దసరా పర్వదిన శుభాకాంక్షలు.



# మహార్నవమి సందర్భంగా ప్రత్యేక హోమాలు



**శ్రీ వాసవి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు**

**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 01 (నంది పత్రిక):** శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి వైభవోపేతమైన అలంకరణ చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను గంగిశెట్టి తిమ్మయ్య గారు మరియు వారి కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించి నిర్వహించారు.

ఈ వేడుకలో భాగంగా ఉదయం నుంచి ఆలయంలో పవిత్రమైన పూజా కార్యక్రమాలు జరిగాయి. వీటిలో గణపతి హోమం, నవగ్రహ హోమము, దేవి మూలమంత్ర హోమము, ఆవాహిత హోమాలు, చండీ హోమం, పూరా?హుతి, మహా మంగళహారతి వంటివి నిర్వహించబడ్డాయి. ఈ పూజలలో నిర్వహించిన చండీ హోమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దుర్గా సప్తశతిలోని 700 శ్లోకాలతో అమ్మవారిని అగ్ని రూపంలో ఆరాధించే ఈ హోమం అత్యంత శక్తివంతమైనదిగా భావిస్తారు. ముఖ్యంగా లోక కల్యాణం, కుటుంబాలలో సుఖశాంతులు, శత్రువులపై విజయం, ఆరోగ్యం, ఐశ్వర్యం సిద్ధించడం కోసం ఈ హోమాన్ని నిర్వహిస్తారు. ఈ హోమం నిర్వహణతో దేవస్థానం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ వేడుకలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంఘం ప్రెసిడెంట్ చోళవేటి సూర్యనారాయణ, కోశాధికారి పెరుమాళ్ళ నరసింహయ్య, కార్యదర్శి పాలూరు సుబ్రహ్మణ్యంతో పాటు కమిటీ సభ్యులు మరియు యువజన సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ఆమె ఆశీస్సులు పొందారు. అమ్మవారి దర్శనం



కోసం వచ్చిన భక్తులందరికీ దేవస్థానం తరఫున అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు పవిత్రంగా పూజలు వీక్షించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అన్నదానంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## రావణాసుర బొమ్మ దాతగా సమ్మిగౌడ్ చిలువేరు.



**కేసముద్రం, అక్టోబర్ 01(నంది పత్రిక):** కేసముద్రం మండలం లోని ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ క్లబ్ అనుబంధంగా గత 20 సంవత్సరాల నుండి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలలో భాగంగా రావణాసుర వధ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కేసముద్రం మున్సిపాలిటీలోని సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తన వంతుగా రావణాసుర బొమ్మకు దాతగా నిలిచారు. ఈ సందరరేగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా కలిసి దసరా ఉత్సవాలను పురస్కరించుకొని చేస్తున్న రావణాసుర వధ. కార్యక్రమంలో తనను వారి కుటుంబ సభ్యునిగా భావించి భాగస్వామిని చేసినందుకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా గ్రామ యువత యూత్ మాట్లాడుతూ యువత యూత్ అడిగిన వెంటనే స్పందించి దసరా ఉత్సవాలలో భాగంగా రావణాసుర వధ కార్యక్రమానికే కాదు మా గ్రామంలో పేదింటికి ఒక బిడ్డగా, ఆడబిడ్డలకు అన్నగా, యువతకు సోదరునిగా, గ్రామ ప్రజలకు ఒక బిడ్డగా చేస్తున్న సేవలు మరువలేనివని సమ్మి గౌడ్ ఫౌండేషన్ పట్ల వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువత యూత్ క్లబ్ అధ్యక్షులు తండా సంపత్, ఉపాధ్యక్షులు పలస రాకేష్, రావణాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎటురోజు పరిపూర? చారి, ఉపాధ్యక్షులు తండా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోమాకుల రమేష్, పబ్బతి సారంగం, శాగంటి రాములు, ముదురుకోళ్ల రమేష్, అడప రమేష్, ఎండి షబ్బీర్, ప్రవీణ్, శ్రీకాంత్, గంట రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**మహానంది,అక్టోబర్ 01 (నంది పత్రిక):-** మహానంది మండలంలో స్మార్ట్ కార్డుల పంపిణి కార్యక్రమం అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. బుధవారం మహానందిలో ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని,అధికారులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తూ, సూపర్ జీఎస్టి సేవింగ్స్ గురించి ప్రజలకు వివరించుకుంటూ ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుల మతాలకు అతీతంగా సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందజేస్తున్నా మన్నారు. అదేవిధంగా'క్యూఆర్ కోడ్ సౌకర్యంతో కూడిన ఈ కార్డును స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు సరుకులు తీసుకున్న వివరాలు వెంటనే ప్రభుత్వానికి చేరుతాయని తెలిపారు. పంపిణీలో పారదర్శకత పెరుగుతుందన్నారు. పోర్టబులిటీ విధానం ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రమాదేవి,ఎంపీడీవో మహబూబ్ దౌలా, టిడిపి క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి,స్థానిక టిడిపి నాయకులు,మండల తెలుగు యువత అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,లక్ష్మీనారాయణ గౌడ్ ,కుంచెపు రమణ,వడ్డే కైలాస్,పాశం వెంకట రాజా,తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వృద్ధులు తమ జీవితాంతం సమాజానికి, కుటుంబాలకు సేవ చేసినవారే.

**వారి అనుభవాలను, జ్ఞానాన్ని నేటితరం గుర్తించి, గౌరవించాలి.**

**ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందరరేగా వృద్ధులను సన్మానించిన మంత్రి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, వృద్ధులు కాళ్ళకు నమస్కరించి వారినుండి ఆశీస్సులు అందుకున్న మంత్రి కొలుసు పార్థసారథి ...**



**ఏలూరు/(ఆగిరిపల్లి,) చీఫ్ బ్యూరో అక్టోబరు 1: నంది పత్రిక** ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం - గ్రామ సచివాలయం వద్ద బుధవారం ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందరరేగా వృద్ధులకు పూలమాలలు, శాలువాలు కప్పి, పండ్లను అందించి మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ వృద్ధులు పట్ల సమాజంలో పెరుగుతున్న నిర్లక్ష్యం, వారి హక్కుల పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేయడానికి అక్టోబరు 01వ తేదీన వృద్ధులు దినోత్సవం జరుపు కుంటున్నామని తెలిపారు. వృద్ధులకు గౌరవం, సంరక్షణ, అనుభవాలను గుర్తించడం, వృద్ధాప్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడం మనందరి బాధ్యత అన్నారు. నేటికాలంలో వృద్ధులకు సరైన సంరక్షణ, ఆదరణ లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, కొన్ని ఏళ్ళు తర్వాత మనం కూడా వృద్ధాప్య దశకు వస్తామని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని అన్నారు. ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవడంతో చాలా మంది వృద్ధులు ఒంటరితనం, అశ్రయానికి గురవుతున్నారని అన్నారు. వారికి బాసటగా నిలబడి, సమాజంలో గౌరవంగా జీవించేలా చూడవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ వృద్ధులకు ఆర్థిక భద్రత, గౌరవం, ఆరోగ్య సంరక్షణ, హక్కులను పరిరక్షించవలసిన బాధ్యత సమాజంతో పాటు మనందరిపై ఉందన్నారు. నేటియువత వారి అనుభవాలను నేర్చుకుని, గౌరవించి వారి సూచనలు, సలహాలను స్వీకరించాలని అన్నారు. వృద్ధులపట్ల నిర్లక్ష్యం, వేధింపులు వంటి సమస్యలుపై అవగాహన కలిగించాలని అన్నారు. భద్రతతో కూడిన జీవితాన్ని వృద్ధులకు అందించడానికి ప్రతి ఒక్కరూ ముందుకురావాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా వ్యవసాయ జెడి షేక్ హబీబ్ భాషా, జిల్లా పరిషత్తు సిఇవో యం.శ్రీహరి, యంపిడివో బి.భార్గవి, డిప్యూటీ తహశీల్దారు జి.పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు, వృద్ధులు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బందికి టీ షర్ట్స్ బహూకరణ.



**కేసముద్రం, అక్టోబర్ 01(నంది పత్రిక):** కేసముద్రం సబ్ డివిజన్ లో ఏడిఇ మచ్చ ఐలయ్య, ఏఇ రాజు, కర్ణాకర్ సబ్ ఇంజనీర్ ల ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఉద్యోగులకు దసరా కానుకగా టిజిఎన్పిడిసిఎల్ కేసముద్రం సబ్ డివిజన్ టీషర్ట్స్ లను బహుకరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కేసముద్రం, ఇనుగుర్తి మండలంలో గల విద్యుత్ వినియోగదారులకు దసరా శు భాకాంక్షలు తెలియచేస్తూ విధ్యుత్ ప్రమాదాలపై జాగ్రత్త వహించాలని, ఎటువంటి విద్యుత్ సమస్యలున్న విద్యుత్ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. వర్షాకాలంలో తడిసిన విద్యుత్ స్తంభాలను తాకకూడదని, బట్టలు ఆరవేసుటకు ఇనుప వైర్ ని వాడకుండా నూలు తాడు వాడాలని, బోర్ బావుల వద్ద మోటార్ కి ఎర్త్ తప్పని సరిగా చేసుకుంటూ ఐఎస్ఐ మార్క్ ఉన్న విద్యుత్ పరికరాల్ని వాడాలని సూచిస్తూ, విద్యుత్ ను ఆదా చేసి, సంస్థకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఐ, ఎల్ఐ, ఎల్ఎం, ఏఎల్ఎం, జేఎల్ఎం, కట్టర్స్, స్పాట్ బిల్లర్స్ పాల్గొన్నారు.

## అటవీ సంరక్షణ వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన.



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 01(నంది పత్రిక):** డిప్యూటీ డైరెక్టర్ ఎన్ ఎస్ టి ఆర్ నంద్యాల మరియు చలమరేంజ్ ఆఫీసర్ ఉదయ దీ ప్ ఆదేశాల మేరకు వన్యప్రాణుల సంరక్షణ పైఅవగాహన కార్యక్రమము ఏర్పాటు చేసినట్లు పెద్ద కంబలూరు సెక్షన్ ఆఫీసర్ కిషోర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చెలమ రేంజ్ లోని పెద్ద కంబలూరు , డి కొట్టాల, ఎల్లవత్తుల శ్రీరంగాపురం ,కోటకొండ మహాదేవపురం గ్రామాల్లోఅవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అటవీ మరియు వన్యప్రాణుల చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అక్రమంగా అడవిలోకి ప్రవేశించడం చెట్లు నరకడం వన్య ప్రాణులు వేటాడిన , అడవి లో పశువులను మేపడం వంటి పనులు చేస్తే అటవీ చట్టాల తో కఠినంగా శిక్షించబడుదురు అని హెచ్చరించడమైనది. అలాగే అడవికి దగ్గరలో ఉన్న గ్రామాల లో హెచ్చరికలు పోస్టర్ల ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ప్రొటెక్షన్ లో భాగంగా అటవీ సంపద అయినా వెదురు అక్రమంగా తరలిపోకుండా నాకాబంది నిర్వహిస్తూ చెక్ పోస్ట్ ల లో మరియు అనుమానాస్పద ప్రదేశాల లో వాహనాలు తనిఖీ చేయడం కూడా జరుగుతుందన్నారు. కావున మన అడవి సంపదను కాపాడుకొనుటకు ప్రజలు కూడా అటవీ శాఖకు సహకరించాలని ప్రజలను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్, విజయవర్ధన్,బీట్ ఆఫీసర్లు రామారావు, నాగప్ప తదితరులుపాల్గొన్నారు.



## అర్హులైన వారందరికీ కూడా పింఛన్లు అందిస్తాం

**దిబ్బనకల్ సర్పంచ్ లక్ష్మన్న**



**ఆదోని ప్రతినిధి,అక్టోబర్ 1 నంది న్యూస్ :** ఆదోని మండల పరిధిలోని దిబ్బనకల్ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వం నుండి పింఛన్ అందే విధంగా కృషి చేస్తానని దిబ్బనకల్ సర్పంచ్ లక్ష్మన్న తెలిపారు. బుధవారం గ్రామంలో సచివాలయం సిబ్బందితోపాటు ఆయన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. సందరరేగా లక్ష్మన్న మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో రాక్షస పాలన కొనసాగిందని కానీ ఇప్పుడు చంద్రన్న పాలన వచ్చిందని తెలిపారు. అదేవిధంగా ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు సహాయ సహకారాలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి నడుపుతానని తెలిపారు. అర్హులైన ప్రజలందరికీ కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందెందుకు తమ గ్రామంలో ఉన్న టిడిపి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేష్, పంచాయతీ సెక్రెటరీ బాబు, సచివాలయ సిబ్బంది సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా భారతీయ జనతా పార్టీ నాయకులు గురురాజ్ దేశాయి పుట్టినరోజు వేడుకలు



**ఎమ్మిగనూరు అక్టోబర్ 1,(నంది పత్రిక)** నందవరం భారతీయ జనతా పార్టీ నాయకులు,ఆత్మ నిరరే భారత్ అభియాన్ సంకల్ప్ కర్నూల్ జిల్లా కో కన్వీనర్ గురురాజ్ దేశాయి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన నందవరంలో బాణా సంచి కాల్చి భారీ కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు,అభిమానులు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు,కార్యకర్తలకు,ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యదర్శి దయ సాగర్,19 వార్డు ఇంచార్జ్,భాస్కర్ శిల్పి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బి ఎలా నారాయణ,గాజులు సురేంద్ర,ఖాసీం నాయుడు,లోకేష్,నాగలదిన్నె భీమేష్,మాజీ సర్పంచ్ రామన్న గౌడ్,దేశాయి యూత్ సభ్యులు కాసీం,తోట పాండు,కె.శివ,మైనారిటీ నాయకులు అబ్దుల్లా,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపిన వారి లో ఉన్నారు.

## బుక్కాపురంలో తెలుగుతమ్ముళ్లు బాహా బహి ..?

**మహానంది,అక్టోబర్ 01 (నంది పత్రిక ):-** పింక్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగు తమ్ముళు బాహాబహిగా దాడులు చేసుకున్నారు. బుధవారం మహానంది మండలం, బుక్కాపురం గ్రామంలో వృద్ధులకు,వికలాంగులకు, వితంతువులకు అధికారులు పింక్షన్లను పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు పంచాయితీ కార్యాలయం ఎదుట నడి రోడ్డుపై ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దీనిని చూసిన గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక గ్రామంలో వర్గపోరు ప్రారంభం అయింది. తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ఇరువర్గాలుగా ఏర్పడ్డారు. ఏమి చేయాలన్న అధికారులకు తలనొప్పిగా మారింది. ఉదయం పింక్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుండగా తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు. కొద్దిసేపటికి బహిరంగంగానే ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో చూసిన వారంతా ముక్కున వేలేసుకున్నారు. అధికారులు చేసేదేమిలేక గమ్మునుండి పోయారు. పింక్షన్ల పంపిణీ ప్రాంతంలోనే ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది.

## యువకులు క్రీడలలో రాణించాలి

**- టిడిపి మార్కెట్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్**



**ఎమ్మిగనూరు అక్టోబర్01 ,(నంది పత్రిక)** యువకులు క్రీడలలో బాగా రాణించాలని టిడిపి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావుదేశాయ్ తెలిపారు. నందవరం మండల కేంద్రంలో దసరా సందరరేగా కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఆయన బుధవారం కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడారు. యువకులలో క్రీడాసూర్తేని నింపడం కొరకు పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. టోర్నమెంటుకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి 30 జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. పట్టుదలతో ఆడి విజయం సాధించాలని జట్ల సభ్యులకు తెలిపారు. మొదటి విజేతకు 10116,రెండవ విజేతకు 5116,మూడవ విజేతకు 3116 ప్రైజ్ మనీ ఇస్తున్నట్లు చెప్పారు. టిడిపి మండల కార్యదర్శి లక్షప్ప,రేషన్ షాప్ డీలర్లు చాకలి మల్లికార్జున,చాకలి వెంకటేష్,బి.మోహన్, తెలుగు ఈరన్న,వడ్డీగిరి నరసింహులు,చాకలి శ్రీనివాస్,చాకలి పంపయ్య,నజీర్,వంకగడ్డ వలి, సల్మాన్,దావీద్ పాల్గొన్నారు.

## డిసెంబర్‌లో భారత్ పర్యటనకు రానున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ డిసెంబర్ నెలలో భారత్ పర్యటనకు రానున్నారు. ప్రతి సంవత్సరం జరిగే శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు డిసెంబర్ 5-6 తేదీల్లో ఆయన భారత్‌కు విచ్చేయనున్నారు. రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తున్న కారణంగా భారత్‌పై అమెరికా అధిక సుంకాలు విధిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో పుతిన్ రాక ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఆరోగ్యకర మహిళ శక్తివంతమైన కుటుంబానికి పునాది.



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 01 (నంది పత్రిక):** కుటుంబంలో స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబాలు మొత్తం శక్తివంతంగా వృద్ధి చెందుతాయని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్ వైద్యాధికారి డాక్టర్ భాగ్యలక్ష్మి తెలిపారు. బుధవారం మండలంలోని ముత్తలూరు మరియు చిత్రేనిపల్లె గ్రామాలలో జరిగిన స్వస్త్ నారి సశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు అనుదినం గంపెడు ఇంటి బాధ్యతలతో , పిల్లలను సకాలంలో స్కూళ్లకు కాలేజీలకు పంపే హడావుడి వ్యవహారాలతో సతమతమౌతుంటారు. అందువల్ల సరైన పోషకాహారం నిరీ?త సమయాలలో తీసుకోలేక తమ ఆరోగ్య విషయం లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తారని తద్వారా కొన్ని శారీరక మానసిక వ్యాధుల బారిన పడతారని కొన్ని ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని శారీరక మానసిక రుగ్మతలు ఏమైనా గుర్తిస్తే వాటికి సకాలంలో చికిత్సలు చేయించుకుంటే మహిళలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండి తమ కుటుంబాలను శక్తివంతంగా తీర్చిదిద్దుకుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రత్నాలు హెల్త్ సూపర్వైజర్ రసూల్ సిహెచ్ ఓ లు సుస్మిత రాజేశ్వరి ఏ ఎన్ ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు ఒకేసారి పెంచడం చరిత్రాత్మకం నిర్ణయం.

**దేశంలోనే మన ఆంధ్రప్రదేశ్ అత్యధిక పెన్షన్లు పంపిణీలో ప్రథమ స్థానంలో ఉన్నాము. జిల్లాలో 2 లక్షల 60 వేల 765 మందికి 114.14 కోట్ల రూపాయలు పెన్షన్లదార్లకు పెన్షన్లు సొమ్ము పంపిణీ. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

**ఏలూరు/(ఆగిరిపల్లి,)చీఫ్ బ్యూరో అక్టోబరు 01:నంది పత్రిక** ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం – డాక్టరు బి.ఆర్.అంబేద్కర్, బుడ్డగూడెం కాలనీలలో బుధవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు ప్రతి గడపకు వెళ్ళి, వారి యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితులు, గ్రామానికి ఇంకా అవసరమైన అభివ ృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకుని, లబ్దిదారులకు పెన్షన్లు సొమ్మును రాష్ట్ర గ ృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంయుక్తంగా అందజేశారు. ముందుగా బుడ్డగూడెం కాలనీ వద్ద బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అంజలి ఘటించారు.

ఈ సందరరేగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రం మీద రూ 14 లక్షల కోట్ల అప్పులు భారం పెట్టినా, ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేలా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఒకేసారి పెన్షన్లు పెంచి, మూడు నెలలు ఏరియర్సుతో కలిపి అందజేసామన్నారు. ప్రతినెల 01వ తేదీ ఉదయాన్నే ప్రతి గడపకు వెళ్ళి పెన్షన్లు సొమ్మును పంపిణీ చేస్తున్నామని, లబ్ధిదారులు ముఖంలో చిరునవ్వు, కళ్ళల్లో ఆనందంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో పెన్షన్లు దారులకు పంపిణీ చేసే సొమ్ము ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పదిరెట్లు ఎక్కువ అని, దేశంలోనే మన రాష్ట్రం అత్యధిక పెన్షన్లు పంపిణీలో ప్రథమస్థానంలో ఉన్నామన్నారు. 01వ తేదీనే నూటికినూరుశాతం పెన్షన్లు దారులకు పెన్షన్లు పంపిణీ చెయ్యడానికి జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని అన్నారు. ప్రతినెల మొదటి రోజునే సామాజిక పెన్షన్లు దారులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుకు కూడా జీతాలు అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ 250 రూపాయలు మాత్రమే పెన్షన్లు సొమ్ము పెంచేవారని, మన ప్రజా ప్రభుత్వంలో విడతలు వారీ కాకుండా ఒకేసారి పెంచి మూడు నెలలు బకాయిలు కలిపి లబ్ధిదారులకు అందజేశామని అన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు జీతాలు పెంచమని మాట అటుంచి మాకు జీతాలు 01వ తారీఖున ఇవ్వండి మహా ప్రభో అనేవారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అండగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో మన ఆంధ్రప్రదేశ్ లో అభివ ృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో సామాజిక పెన్షన్లు అందజేస్తున్నదని, సద్వినియోగం



చేసుకుని మంచి ఆరోగ్యంతో సమాజంలో గౌరవంగా జీవించాలని అన్నారు. పింఛన్లను ఇంటింటికీ వెళ్ళి పంపిణీ చేసేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఏరాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు అందజేయడం జరుగుచున్నదని, లబ్ధిదారులు భవిష్యత్తు అవసరాలు కోసం కొంతపొదుపు చేసుకోవాలని సూచించారు. 01వ తేదీనే నూరుశాతం పెన్షన్లు దారులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, అనివార్య కారణాలచేత 1వ తేదీన తీసుకొని పెన్షన్లుదారులు 03వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 5175 మంది సచివాలయ మరియు ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, యంపిడివో బి.భార్గవి, డిప్యూటీ తహశీల్దారు జి.పవన్ కుమార్, మండల వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, వివిధరకాలు సామాజిక పింఛన్లుదారులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## విభిన్నప్రతిభావంతులకు వీల్ చైర్స్ చేతి కర్రలను అందజేసిన జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరుచీఫ్ బ్యూరో, అక్టోబర్, 1నంది పత్రిక** జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు వీల్ చైర్స్ అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విభిన్న ప్రతిభావంతులు, వయోవ ృద్ధులు సంక్షేమ శాఖ ఏడి రామ్ కుమార్ ని ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ హాలు వద్ద బుధవారం విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్స్, చేతి కర్రలను కలెక్టర్ అందజేశారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అందించిన 15 వీల్ చైర్స్ ను ఏలూరు విభిన్న ప్రతిభావంతులు, వయోవ ృద్ధులు సంక్షేమ శాఖ ఏలూరు అసిస్టెంట్ డైరెక్టర్ రామ్ కుమార్ కు అందించడం జరిగిందని, ఈ వీల్ చైర్ లను అవసరమైన వయోవ ృద్ధులు మరియు విభిన్న ప్రతిభవంతులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందరరేగా రెడ్ క్రాస్ సొసైటీ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఎం బి ఎస్ వి ప్రసాద్, వైస్ చైర్మన్ జె. సత్యనారాయణ రాజు, ట్రెజరర్ ఎన్.బ్రహ్మానందం, కార్యదర్శి బి. బెన్నీ, కమిటీ సభ్యులు ఏ.నాగేశ్వరరావు, ఎం చంద్రశేఖర్, ఎం వివిఎస్ నాగేశ్వరరావు, ఎం.అజయ్ బాబు, కోఆర్డినేటర్ వి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం వసతిగృహాలకు అంగన్వాడి కేంద్రాలకు రైస్ సప్లై చేయుట జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 01నంది.పత్రిక** జిల్లాలోని మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన ఫైన్ వెరైటీ రైస్ బ్యాగ్ ల ప్యాకింగ్ కు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు బుధవారం కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన ఫైన్ వెరైటీ రైస్ సరఫరాపై బిడ్డర్స్ మరియు సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలలో భాగంగా మధ్యాహ్న భోజన పథకం, వసతి గ ృహాలు, అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన ఫైన్ రైస్ 25 కేజీ ప్యాక్‌లు మరియు ఫోర్టిఫైడ్ రైస్ 3 కేజీ ప్యాకెట్లను సివిల్ సప్లై గోదాముల వద్ద ప్యాకింగ్ చేయుటకు అర్హతగల ఏజెన్సీల ఎంపిక కోసం ఎన్ ఈ ఎం ఎల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఈ%--%రివర్స్ వేలం నిర్వహించబడుతుంది అన్నారు. ఆసక్తి గల



ప్యాకింగ్ ఏజెన్సీలు, కంపెనీలు, కోఆపరేటివ్ సొసైటీలు షరతులకు లోబడి దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. 25 కేజీ రైస్ ప్యాక్‌లకు ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయ్ అవసరమైన పి పి బ్యాగులు, క్యూ ఆర్ కోడ్ ట్యాగ్‌లు అందిస్తుందన్నారు. 3 కేజీల రైస్ ప్యాక్‌లకు, 50 కేజీ సెకండరీ బ్యాగులకు ఏజెన్సీలు తాము డిజైన్ ఆమోదం తీసుకొని కొనుగోలు చేయాలి అన్నారు. 7 రోజుల్లో కేటాయించిన పరిమాణాన్ని ప్యాక్ చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 5 రోజుల్లో పూర్తి చేయాలి అన్నారు. ఆసక్తి గలవారు అర్హత కోసం ఆర్థిక సంవత్సరానికి రూ.10 లక్షల వార్షిక సగటు టర్నోవర్ ఉండాలి అన్నారు. అలానే %+ూ% రిజిస్టర్ అయి ఉండాలి అన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఎన్ ఈ ఎం ఎల్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి సూచించారు. టెక్నికల్ డాక్యుమెంట్లను ఈ-వేలం తేదీలు %ూూూజూజూ% వెబ్‌సైట్ %ఱఱఱ.ఖజూంఎంఎశ్రీ.ఱఅ% మరియు %చీవమీా% వెబ్‌సైట్‌లో ప్రకటించబడతాయని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ ద్వారా తెలుసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు. సందేహాల నివ ృత్తికి ప్రసాద్ రెడ్డి, ఎన్ ఈ ఎం ఎల్ రిలేషన్ షిప్ మేనేజర్ సెల్ నెంబర్.9962059599, సాయి, జిల్లా ఆఫీసు, సివిల్ సప్లై కార్యాలయం : 9949983864 లలో సంప్రదించాలని తెలిపారు.

## నాయకుల తీరు పై అసహనం... జీ.ఎస్.టి అవగాహనలో బహిర్గతం..



**వెలుగోడు, అక్టోబర్ 1 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలో బుధవారం జీఎస్టీ తగ్గింపుపై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందరరేగా పాల్గొన్న సీనియర్ అమీర్ హంజా తన అసహనాన్ని బహిర్గతం చేశారు. తెదేపా ఆవిరావేం నుంచి పార్టీలో కొనసాగుతున్న, సీనియర్ నాయకులను పట్టించుకోకుండా, ఇటీవలే ఇతర పార్టీల నుంచి చేరిన వారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. తీరు సరిగా లేదని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పార్టీ పట్ల నిబద్ధతతో ఎన్నాళ్లుగానో క ృషి చేస్తున్న మా వంటి సీనియర్లకు విలువ ఇవ్వకపోవడం బాధాకరం. అనేది సమన్వయకర్త, పార్టీ పెద్దలు స్పష్టం చేయాలి" అని వాపోయారు. ఇక జీఎస్టీ తగ్గింపుతో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు కలిగే ప్రయోజనాలను అన్నారపు శేషిరెడ్డి ప్రజలకు వివరించారు. అదే విధంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి, అధికారులతో కలిసి సామాజిక పెన్షన్లు కూడా కూటమి ఏర్పాటు చేసింది. అనంతరం జీఎస్టీ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండ్ల శంకర్ రెడ్డి, ఫిషరీస్ అధికారి హీరా నాయక్, ఎమ్మార్వో శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముల్లా అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్, జనసేన మండల అధ్యక్షులు షాలు బాషా, బిజెపి మండల అధ్యక్షులు పోతుల నాగరాజు తదితరులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు లభించే ఆర్థిక ప్రయోజనాల గురించి జిల్లాలో ప్రతి ఒక్కరికి తెలిసేలా అధికారులు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి.




**సూపర్ జీఎస్టీ.....సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

**ఆలమూరు చీఫ్ బ్యూరో అక్టోబర్ 1 నంది పత్రిక** సూపర్ జీఎస్టీ...సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పెనుమంట్ర మండలం ఆలమూరు సచివాలయం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఎగ్జిబిషన్లో ఏర్పాటుచేసిన వివిధ వ్యవసాయ యంత్ర పరికరాలను, పనిముట్లను, జీఎస్టీ తగ్గింపునకు ముందు ధరలు, తగ్గించిన తరువాత ధరల వ్యత్యాసాన్ని పరిశీలించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు అమలులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అధికారులందరూ పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. జీఎస్టీ తగ్గింపు తదుపరి ఏయే వస్తువులకు ఎంత మేర ధరలు తగ్గాయి, ఎంత మేరకు ఆదా జరుగుతుంది ఇంటింటా ప్రచారం చేయడం జరుగుతోందన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రతి కుటుంబానికి నెలకు 2 వేల నుండి 3 వేల రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్, వ్యవసాయ, వైద్య, ఇన్సూరెన్స్, తదితర రంగాలకు చెందిన ధరలు తగ్గాయి అన్నారు. ఈ తగ్గింపు వల్ల ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందన్నారు. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు లభించే ఆర్థిక ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరికి తెలిసేలా ఇంటింటి ప్రచారంలో కరపత్రాల పంపిణీ తో పాటు ర్యాలీలు, ఎగ్జిబిషన్స్,వర్క్ షాపులు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందరరేగా సూపర్ జీఎస్టీ....సూపర్ సేవింగ్స్ కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు ద్వారా వ్యవసాయ, ఆక్వా , ఇన్సూరెన్స్,మందులు, పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రి తదితర వస్తువులు ధరలు బాగా తగ్గాయన్నారు. దీనివల్ల సామాన్యులకు ఆర్థికంగా ఎంతో లాభం చేకూరుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా ఏ మేరకు ప్రజలకు మేలు జరుగుతుందో ప్రతి ఒక్కరికి తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈనెల 9వ తేదీ నుండి ప్రతి పల్లె లో జిఎస్టీ తగ్గింపు ద్వారా లభించే ప్రయోజనాలపై ప్రజలకు తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేయబడతామన్నారు. అనంతరం ఆలమూరు సచివాలయం నుండి మార్టేరు సెంటర్ వరకు ట్రాక్టర్ ర్యాలీని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జెండా ఊపి ప్రారంభించి మార్టేరు సెంటర్ వరకు జోరున వాన కురుస్తున్న ట్రాక్టర్ పై ఉండి ర్యాలీలో పాల్గొన్నారు. దారి పొడవునా మహిళలు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టరుకు పూల దండలు వేసి ర్యాలీని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కె.వి శ్రీనివాసరావు, తహాసిల్దార్ వై రవికుమార్, గ్రామ సర్పంచ్ ఎం.వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## నంద్యాల శ్యామల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఆయుధ పూజ: ఉద్యోగులు, సిబ్బందికి ఆయుధాలే దైవాలు!

**సిరివెళ్ల (నంది పత్రిక)** నంద్యాల: శ్యామల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో బుధవారం (1.10.2025) ఆయుధ పూజ వేడుకలు ఘనంగా జరిగాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వచ్చే మహా నవమి రోజున ఈ పూజను నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందరరేగా హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, నర్సులు, మరియు ఇతర సిబ్బంది తమ వ ృత్తికి సంబంధించిన పరికరాలు, యంత్రాలు, ఆపరేషన్ థియేటర్ సామాగ్రి, వాహనాలు మరియు కార్యాలయ పనిముట్లకు ప్రత్యేక పూజలు చేశారు. సాధారణంగా ఆయుధ పూజ రోజున ప్రజలు తమకు జీవనోపాధినిచ్చే పనిముట్లను, వాహనాలను పూజిస్తారు. అదేవిధంగా శ్యామల హాస్పిటల్‌లో రోగులకు మెరుగైన సేవలు అందించడానికి ఉపయోగించే వైద్య పరికరాలు మరియు యంత్రాలనే దైవాలుగా భావించి పూజించడం ఇక్కడ ప్రత్యేకత సంతరించుకుంది. ఈ పూజల ద్వారా తమ పరికరాలు ఎప్పుడూ ఎలాంటి అడ్డంకులు లేకుండా పనిచేయాలని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే శక్తిని తమకు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్, డాక్టర్ శ్యామల హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే.. గిత్త జయసూర్య





## పేదలకు ఎంతో ఉపయోగకరంగా స్మార్ట్ రేషన్ కార్డులు వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే స్మార్ట్ కార్డులు రేషన్ సరుకులు

**జూపాడుబంగ్లా అక్టోబర్ 1 (నంది పత్రిక)** మండలంలోని స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి బుధవారం నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బుధవారం స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా కార్డుదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందరరేగా నందికొట్కూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయ సూర్య మాట్లాడుతూ లబ్ధిదారులకు ఉపయోగపడే విధంగా కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. ఈ కార్డులో ఆ కుటుంబ సభ్యుల వివరాలన్నీ ఉంటాయని రేషన్ డిపోల్లో వద్ద స్కాన్ చేసిన వెంటనే వివరాలన్నీ తెలుస్తాయని అన్నారు. మండల వ్యాప్తంగా 11,7 15 కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వృద్ధులకు,వికలాంగులకు రేషన్ సరుకులు ప్రతినెల స్థానిక డీలర్లు వారిఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ కార్డులను స్థానిక రేషన్ షాపులో పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రజలు ప్రతి ఒక్కరూ స్మార్ట్ రేషన్ కార్డు పొందాలని ఆయన పిలుపునిచ్చారు. మండల స్థాయి అధికారులు రేషన్ కార్డుల పంపిణీ పై అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్ల యాదవ్, జూపాడుబంగ్లా మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, 80 బన్నూరు సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, తర్తూరు దేవస్థాన చైర్మన్ నారాయణరెడ్డి, టిడిపి అధికార ప్రతినిధి సి. గిరీశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు వేణుగోపాల్ రెడ్డి, జంగాల పెద్దన్న, మద్దూరు సుధాకర్, నల్లబోతుల రాముడు, తుడిచెర్ల గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి, రవి కుమార్ యాదవ్, రాఘవయ్య, గ్రామ సర్పంచ్ బాలయ్య, లక్ష్మణ గౌడ్, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, డిప్యూటీ తాసిల్దార్ సత్యదీప్, రీ సర్వే డీటీ నాగన్న, అధికారులు, కార్డుదారులు పాల్గొన్నారు.




## పచ్చ కూటమి నాయకుల దౌర్జన్యాలను డిజిటల్ బుక్ లో నమోదు చేయండి... మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె అక్టోబర్ 1నందిపత్రిక** వైసీపీ నాయకులు కార్యకర్తల పై పచ్చ కూటమి నాయకులు చేస్తున్న అరాచకాలు దౌర్జన్యలాను డిజిటల్ బుక్ లో నమోదు చేయాలని మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలకు సూచించారు. బుధవారం కోవెలకుంట్ల పట్టణం వ్యవసాయ మార్కెట్ సమీపంలో మండల వైయస్సార్ పార్టీ కార్యకర్తల సమీక్షా సమావేశం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి బనగానపల్లె నియోజకవర్గ పరిశీలకుడు భూమా కిషోర్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కర్రా హర్షవర్ధన్ రెడ్డి,అంబటి రవి కుమార్ రెడ్డి,జిల్లా వైయస్సార్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి,మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు బీవీ నాగార్జున రెడ్డి,రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవి రెడ్డి,యువజన విభాగం.అధ్యక్షుడు భూపాల్ రెడ్డి,వైయస్సార్ పార్టీ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి, భీమి రెడ్డి ప్రతాప్ రెడ్డి,ఎల్ వి సుధాకర్ రెడ్డి, దిల్క్ భాషా,అక్బర్ భాష,వైయస్సార్ పార్టీ తదితర నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే మండల అనుబంధ విభాగం కమిటీలు ఏర్పాటు చేస్తామని పార్టీ కోసం కష్టపడే వారికే పదవులు ఉంటాయని అన్నారు.గతంలోఅందరూ మనవాళ్ళే అని మోసపోయామనిఅలాంటి తప్పులు మళ్ళీ జరుగకుండా చూస్తామన్నారు.ఈ దఫా అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ 2.0 ను చూస్తారని అన్నారు ఇప్పుడు కక్ష్య సాధింపు చర్యలకు వత్తాసు పలుకుతున్న ఏ ఒక్క అధికారిని విడిచిపెట్టే ప్రసక్తి ఉండదని అందరు ధైర్యంగా పార్టీ కోసం పనిచేయాలని సూచించారు.

## ఏలూరు ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకలు హాజరైన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు చీఫ్ బ్యూరో, అక్టోబర్, 1 :నంది పత్రిక** అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలు ఏలూరు కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో బుధవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఏలూరు జిల్లా నలుమూలల నుండి దాదాపు 150 మంది వయో వృద్దులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. కన్న బిడ్డల నిరాధరణకు గురైన లేదా కన్న బిడ్డల చేతిలో మోసపోయిన తల్లితండ్రులు తమ దగ్గరలోని తహసీల్దార్, ఆర్డీఓ వారిని కలిసి న్యాయం కోసం దరఖాస్తు చేయవచ్చని, వెంటనే వారి పిల్లలపై కేసులు నమోదు చేసి వృద్దులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతీ వృద్ధులకు పెన్షన్ అందిస్తున్నామని, అర్హత ఉంది ఇంకా పెన్షన్ రాని వారు దగ్గరలోని గ్రామ/వార్డ్ సచివాలయంలో దరఖాస్తు అందించవచ్చన్నారు. ఈ సందరరేగా వయోవృద్ధుల సంక్షేమానికి సేవలందిస్తున్న 15 మంది వయోవృద్ధులు దుశ్శాలువా, మెమెంటోలతో జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించారు. సందరమేుగా జిల్లా లోని వయో వృద్దులకు నిర్వహించబడిన ఆటల పోటీలు గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. . ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.రామ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్, శారద, సెట్.వెల్ సీఈఓ ప్రభాకర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ కుకునూరి రామచంద్ర రావు, శివరామ కృష? , దాసరి గణేష్ బాబు, ప్రభృతులు పాల్గొన్నారు

## టక్కోలు అరుంధతి వాడ రామాలయంనకు చమర్తి చేతుల మీదుగా సీతారాముల ఉత్సవ విగ్రహాలు



**సిద్ధవటం నంది పత్రిక అక్టోబర్ 1** సిద్ధవటం మండలం టక్కోలు గ్రామపంచాయతీ లో రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు గారు సందడి చేశారు.ముందుగా టక్కోలు గ్రామ ప్రజల ఆహ్వానాన్ని మన్నించి అక్కడికి విచ్చేసిన చమర్తి. ఆయన చేతులు మీదుగా రామాలయానికి ఉత్సవ విగ్రహాలు అందించారు. స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం చమర్తి మాట్లాడుతూ నా చేతుల మీదుగా ఉత్సవ విగ్రహాలను అందించడం చాలా సంతోషకరమైన విషయం అని, ఆ దేవుని దయ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకోవడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో నాగ ముని రెడ్డి, కుప్పాల వెంకటసుబ్బయ్య, రాజశేఖర్ యాదవ్, చెంచయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు ప్రజలు యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సీఐ బాబు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు

## టక్కోలులో నూతన రేషన్ షాపు ప్రారంభోత్సవం

### స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు



**సిద్ధవటం నంది పత్రిక అక్టోబర్ 1** సిద్ధవటం మండలం టక్కోలు గ్రామపంచాయతీ లో రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు సందడి చేశారు.ముందుగా టక్కోలు లో ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన రేషన్ షాపు ను ప్రారంభించారు.అనంతరం చమర్తి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి వస్తువుపై భారీగా రేట్లు పెంచి నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జీఎస్టీ రేట్లు తగ్గించి నెల నెల ప్రజలకు ప్రతి ఇంటికి 6000 నుండి15000 వేల రూపాయల ఆదాయ సమకూరుస్తున్నామని, వైసిపి ప్రభుత్వంలో విద్యుత్ బిల్లులు పది రెట్లు పెరిగితే కూటమి ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి గాడిలో పెట్టడం జరిగిందని, విద్యుత్ సంస్కరణల ఆదాయంలో నెంబర్ వన్ గా నిలపడంతో ప్రజలకు ట్రూ ఆఫ్ చార్జీలు తగ్గించిన ఘనత మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు దక్కుతుంది అంతేకాకుండా మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్యలో ఎన్నో మార్పులు చేసి మెగా డీఎస్సీ అతి తక్కువ కాలంలోనే పూర్తి చేసిన ఘనత మన యువ నాయకులు నారా లోకేష్ దక్కుతుంది. కావున ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగ ముని రెడ్డి, కుప్పాల వెంకటసుబ్బయ్య, చెంచయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, తహసిల్దారు ఆకుల తిరుమల బాబు, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు,అధికారులు, గ్రామస్తులు కార్యకర్తలు ప్రజలు యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ బాబు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు

## అడవి జంతువులను వేటాడటం నేరం



**మహానంది, అక్టోబర్ 01 (నంది పత్రిక):–** అడవి జంతువులను వేటాడటం నేరమని డీఆర్వో హైమావతి తెలిపారు. అడవి జంతువులు,అడవులను రక్షించుకోవడం ద్వారా కలిగే ఉపయోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మహానంది మండల పరిధిలోని ఆర్.ఎస్.గాజులపల్లి,మహానంది గ్రామాలలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.అడవి జంతువులను వేటాడటం నేరమన్నారు.అడవులను రక్షించుకోవడం అందరి బాధ్యతని తెలిపారు.అడవులను రక్షించుకోవడం ద్వారా పర్యావరణం దెబ్బతినకుండా మంచి వాతావరణం అందుతుందన్నారు.సకాలంలో వర్షాలు పడతాయన్నారు.ఈ కార్యక్రమంలోఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రాణా ప్రతాప్, శ్రీనివాసులు,ఈ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు దసరా కిట్లు పంపిణీ చేసిన తెదేపా శ్రేణులు



**అమరాపురం నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 01:** మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, వ్యాపారవేత్త మారుతి ప్రసాద్ నివాసం నందు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండలంలోని పాత్రికేయులకు మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎమ్మెస్సార్, జిటిఎస్, పి ఎస్ ఎం దసరా కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, డైరెక్టర్ దాదు, బిఎస్ నాగరాజు, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప మరియు పాత్రికేయులు డ తిమ్మప్ప, శివా చారి, జగన్నాథ్, చంద్రప్ప, కింకెర సిద్దేశ్వర,మల్లికార్జున, ఉప్పరల్లి సిద్దేశ్, నడలుడం నరసింహమూర్తి, సిద్ధప్ప, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ మృతి

**ఉయ్యాలవాడ అక్టోబర్ 1 నంది పత్రిక** ఉయ్యాలవాడ మండల పరిధిలో ఉన్నటువంటి కొండపల్లి గ్రామంలో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి సిద్ధం రెడ్డి నారాయణమ్మ 55 సంవత్సరాలు అనే మహిళా మృతి చెందినట్లు ఏఎస్ఐ ప్రతాపరెడ్డి తెలిపారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కొండుపల్లి గ్రామానికి చెందిన సిద్ధం రెడ్డి శివశంకర్ రెడ్డి ఆడపిల్లల బంగారు తాకట్టు పెట్టి అప్పులు చేశాడని మనస్థాపానికి గురై మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయం చూసుకొని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు గురి అయింది కొంత సమయం తర్వాత స్థానికులు కుటుంబ సభ్యులు గుర్తించి ఆమెను నంద్యాల పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ కోల్పోలేక బుధవారం మృతి చెందింది భర్త శివ శంకర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏ ఎస్ ఐ ప్రతాపరెడ్డి తెలిపారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

### తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మణి



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) అక్టోబర్ 1 కుప్పం :** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ, అడవి ములకలపల్లి గ్రామంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు బుధవారం పంపిణీ చేశారు. ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేయడం పట్ల చెక్కు నత్తం మణి కు అడవి ములకలపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మణి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీన పింఛన్ల పంపిణీ చేయడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ దారులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, భూత్ ఇంచార్జ్ వినోద్, బి ఎల్ ఏ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 03 న జరిగే గ్రామ సభను విజయవంతం చేయండి

### – బద్వేల్ నియోజక వర్గం జనసేన నాయకులు నందకుమార్, శీలంశెట్టి లక్షుమయ్య



**పోరుమామిళ్ల, అక్టోబర్, 01 (నంది పత్రిక):** అక్టోబర్ 3న స్థానిక గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని జనసేన నాయకుడు నందకుమార్,శీలం శెట్టి లక్షుమయ్య జనసేన కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామసభలో పంచాయితీకి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు దుర్వినియోగం కాకుండా అభివృద్ధి చేసుకొనేలా గ్రామ ప్రజలు అందరూ ఒక చోటకు చేరి చర్చించడం జరుగుతుంది అన్నారు. అభివృద్ధి పైన ప్రజలకు పారదర్శకత కలిగేలా ప్రజలందరూ ఈ గ్రామ సభకు హాజరు కావాలి అన్నారు. అలాగే మండలంలోని జనసైనికులు అందరూ కూడా ఆరోజు జరిగే గ్రామ సభకు హాజరుకావాలని,సభను విజయవంతం చేయాలని నందకుమార్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృత్తి విద్యే జీవిత నైపుణ్యాలకు పునాది : ఉపాధ్యాయుల సందేశం.



**వెలుగోడు అక్టోబర్ 01 (నంది పత్రిక):** వృత్తి విద్యలో విద్యార్థులు నైపుణ్యం సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలిక్ ఖాన్, ఇంచార్జ్ మొహిద్దిన్, సీనియర్ ఉపాధ్యాయులు రామకృష?, వొకేషనల్ ట్రైనర్లు ఎం. వెంకటేశ్వర్లు, జి. సునీల్ కుమార్ లు సూచించారు. బుధవారం వెలుగోడు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు దసరా సెలవుల సందరరేగా సమగ్ర శిక్ష స్కిల్ డెవలప్మెంట్ నిర్వహించిన ఇంటర్న్‌షిప్ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమం వెలుగోడు పట్టణంలోని లక్ష్మి కంప్యూటర్స్‌లో ట్రైనర్ జి. సురేష్ బాబు పర్యవేక్షణలో జరిగింది. ఈ సందరరేగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల పాఠ్యపుస్తకాలతో పాటు ప్రత్యక్ష శిక్షణ ద్వారా కూడా జ్ఞానం పొందడం చాలా ముఖ్యమని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, ఐటీ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో 10 రోజులపాటు ప్రత్యక్ష శిక్షణ పొందిన విద్యార్థులు, నిజ జీవితంలో వాటి వినియోగాన్ని గురించిన అవగాహన పొంది, భవిష్యత్తులో వృత్తి విద్యలో నైపుణ్యం సాధిస్తామని విద్యార్థులు తెలిపారు.

## ఎంపిడిఓ కి వినతిపత్రం సమర్పించిన గ్రామ సచివాలయ ఉద్యోగులు



**పోరుమామిళ్ల అక్టోబర్ 01 (నంది పత్రిక ):** పోరుమామిళ్ళ గౌరవ ఎంపిడిఓ కి గ్రామ సచివాలయ ఉద్యోగులు ఈరోజు పెన్షన్ పంపిణీ చేసిన తర్వాత ఎంపిడిఓ కార్యాలయం వద్ద కలిసి వినతి పత్రం సమర్పించారు. దాని యందు ముఖ్య అంశాలు ు ఇంటి ఇంటి సర్వేల నుండి విముక్తి కల్పించాలి. గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల ఆత్మగౌరవం పెంచేలా గ్రామ సచివాలయం నుండి మాత్రమే విధులు నిర్వహిస్తాము. గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులకు నోషనల్ జీతవృద్ధి కల్పించాలి. 6 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి గ్రామ వార్డు ఉద్యోగికి ఏఏఎస్ ద్వారా ప్రత్యేక జీతవృద్ధి ఇవ్వాలి. వెంటనే కనిష్ట సహాయకుల జీత శ్రేణి అమలు చేయాలి. అర్హత ఉన్న ప్రతి ఉద్యోగికి మాతృశాఖలో జ్యేష‘త జాబితా ప్రకారం పదోన్నతులు కల్పించాలి.

## భూముల రీ సర్వే పై అవగాహన గ్రామసభ ఏర్పాటు

### సిద్ధవటం మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు

**సిద్ధవటం నంది పత్రిక అక్టోబర్ 1** మండలంలోని కను మ లో పల్లె గ్రామంలో బుధవారం రీ సర్వే ర్యాలీ నిర్వహించి గ్రామసభ ఏర్పాటు చేశారు ఈ సందరరేగా మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు మాట్లాడుతూ రైతుల పట్టా భూముల ప్రభుత్వ డీకేటి పొలాలు నిర్ధారించుటకై ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు రీ సర్వే క్రింద కనుమలోపల్లి రెవిన్యూ పొలాలలో 3 తేదీ నుండి రీ సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అశ్వ వాహనంపై కొలువై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ కామేశ్వరి అమ్మవారు








## నేత్ర శోభితంగా అమ్మవారి గ్రామోత్సవం ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు నేడు శివకామేశ్వరి (అర్ధనారీశ్వరి)గా ప్రత్యేకంగా కొలువుదీరనున్న అమ్మవారి మూలమూర్తి

**మహానంది అక్టోబర్ 01 (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.10వ రోజు అశ్వ వాహనంపై శ్రీ కామేశ్వరి అమ్మవారు నిజరూప దర్శనం అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు,అలంకారాలు నిర్వహించారు.చిద్విలాసిని కామేశ్వరి ఈ పండుగను పదిరోజులు చేసినా రాత్రులు మాత్రం 9 అని దశమి రోజున అమ్మవారు కామేశ్వరీ అవతారంలో రాక్షససంహారం చేసి ఎంతో ప్రశాంతతతో,చిరునవ్వుతో సకల విజయాలు ప్రసాదిస్తుందని వేదపండితులు రవిశంకర్ అవధాని తెలిపారు.ఈహ తొమ్మిది రోజుల్లోనూ సువాసినీ పూజ.ప్రతిరోజూ ఒక మల్లెపూవును అమ్మవారిగా భావనచేసి ఆమెకు సర్వ ఉపచారాలు చేసి,వస్త్రం, ఫలం సమర్పించాలన్నారు. ఈ పది రోజులూ పసుపు,కుంకుమ,పువ్వులు, గాజులు పంచిపెడితే సౌభాగ్యం లభిస్తుందన్నారు.దేవీభాగవత పారాయణం,శ్రీదేవీ సప్తశతీ పారాయణం,హెూమం సర్వ శ్రేష'ం.దుర్గా ద్వాత్రింశమాలాస్తోత్రం 108సార్లు పారాయణం చేస్తే అఖండఫలితాలు లభిస్తాయన్నారు.అలాగే కుమారీపూజను ఆచరించి మంచి ఫలితాలను పొందవచ్చు.రోజుకొక బాలికను పూజించాలన్నారు.కేవలం 10 ఏళ్లలోపు బాలికలు మాత్రమే ఉండాలన్నారు.భక్తి శ్రద్ధలతో పూజించి ఆ తల్లి కరుణను కోరితే తప్పక ఆమె కరుణిస్తుందన్నారు.సాయంత్రం అశ్వ వాహనంపై శ్రీ కామేశ్వరి దుర్గగా అమ్మవారిని కొలువుదీర్చి వేదపండితులు వేదమంత్రాలతో సహస్ర దీపాలంకరణ సేవ,అష్టవిధ మహా మంగళహారతులు వైభవంగా నిర్వహించారు.అనంతరం చిన్నారుల సాంస్క ృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అనంతరం అశ్వ వాహనంపై శ్రీ కామేశ్వరి అమ్మవారిని ఆశీనులు గావించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశేష జన వాహిని నడుమ నేత్ర శోభితంగా గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,సుబ్బారెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, దేవస్థానం అధికారులు,సిబ్బంది,పూజా దాతలు పాల్గొన్నారు.







# జీఎస్టీ తగ్గింపు మధ్య తరగతి కుటుంబాలకు ఊరట







## మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 01. (నంది పత్రిక ):**నంద్యాల.... వస్తు సేవల పన్ను జీఎస్టీ తగ్గింపు మధ్య తరగతి కుటుంబాలకు ఊరట అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు .ఈ సందరరేగా స్థానిక ఎన్టీఆర్ షాది ఖానా నందు మరియు నంద్యాల 19వ వార్డు నందు జీఎస్టీ కి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి పంపిణీ చేయడం జరిగింది .ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేశంలో మధ్యతరగతి కుటుంబాలను ద ృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిందన్నారు. మధ్య తరగతి కుటుంబాలకు దసరా కానుకగా మోదీ జీఎస్టీని తగ్గించి పండుగను వారం రోజులు ముందుగానే తెచ్చారన్నారు. దీని ద్వారా 400 రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గించారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జాయింట్ కలెక్టర్ విషు? చరణ్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, 19వ వార్డు పొన్నాపురం కాలనీ ఇంచార్జ్ షేక్ మహమ్మద్ రఫీ (మున్నా), టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, జిల్లెల్ల శ్రీరాములు, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల దస్తగిరి, ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథ్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ శేషన్న, వెంకట దాస్, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలి.



## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో.... అక్షర జ్యోతి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 1 ( నంది పత్రిక )**స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు. బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలతో పాటు, గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హెూర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ తదితర ప్రదేశాలలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. అక్టోబర్ 9 న నోటిఫికేషన్ వస్తుందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ %-- ×% ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 9 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 23న మొదటి విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ %-- ××% ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 27 న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 11న ఓట్ల లెక్కింపునిర్వహించబడుతుందని అన్నారు.ములుగు జిల్లా నందు గ్రామ పంచాయతీ ఫేజ్%--%2 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, నవంబర్ 4న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఫేజ్%--%3 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని వివరించారు. నవంబర్ 8న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మొదటి, రెండవ విడతలలోనూ ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, అనంతరం పోలింగ్ రోజునే మధ్యాహ్నం 2.00 గంటల నుండి కౌంటింగ్ జరిపి ఫలితాలు వెల్లడించడం జరుగుతుందని వివరించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి ఎస్ పి రవీందర్, డీపీఓ దేవ్ రాజ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## తగ్గించిన జిఎస్టి విధానాల అమలుపై పరిశీలన.. బచ్చు శరత్ చంద్రకుమార్



**బనగానపల్లె అక్టోబర్ 1నందిపత్రిక** పేదల పై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొన్ని వస్తు సేవల పై జి ఎస్టీ సుంకాలను తగ్గించ్చిందని అయితే వ్యాపరస్తులు ఎంత వరకు తగ్గించిన వాటిని అమలు చేస్తున్నారనే విషయాలను స్వయంగా తెలుకుంటామని బనగానపల్లె మండలం సేవా పక్వాడ్ ఇంచార్జ్ బచ్చు చంద్రకుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు సూచన మేరకు గ్రామస్థాయిలో తగ్గించిన జిఎస్టి విధివిధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అలాగే వ్యాపారస్తులకు కూడా తగ్గించిన జిఎస్టిని కచ్చితంగా అమలు పరచాలని జీఎస్టీ తగ్గింపు ప్రతిఫలాలు ప్రతి ఒక్క వినియోగదారునికి అందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బనగానపల్లె మండలం అధ్యక్షులు యాదగిరి మరియు హరిక ృష? గౌడులు మరియు రాజేష్ కుమార్, నాయక్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లె పట్టణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడిగా అబ్దుల్ ఫైజ్



**బనగానపల్లె అక్టోబర్ 1నందిపత్రిక** బనగానపల్లె పట్టణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడుగా అబ్దుల్ ఫైజ్ ను బనగానపల్లె నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి నియమించారు. ఈ సందర్బంగా బుధవారం ఆబ్దుల్ ఫైజ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో బనగానపల్లె పట్టణ అధ్యక్షుడిగా పదవిని అందించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియచేశారు. తనకు అందించిన పదవికి న్యాయం చేస్తానని అన్నారు.

## మహానంది పోలీస్ స్టేషన్లలో ఆయుధ పూజ




**మహానంది అక్టోబర్ 01 (నంది పత్రిక):–** మహానంది పోలీస్ స్టేషన్లో దసరా పండుగను పురస్కరించుకొని ఆయుధ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయుధాలకు, రికార్డులకు,కంప్యూటర్లకు,వాహనాలకు పూజలు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ చెడుపై విజయం సాధించడంలో ఆయుధాలు ఎంతో ఉపకరించినందుకు కోసం ఈ పూజను సంప్రదాయ బద్ధంగా పూజారులు నిర్వహించినట్లు తెలిపారు.ఈ ఏడాది మండల పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా,శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, సామరస్యమైన జీవితాన్ని ప్రజలు గడపాలని కోరి మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మౌలాలి,పోలీస్ సిబ్బంది శేఖర్, నాగ శేషన్న,ఉసేని,మల్లికార్జున, ఓబులేసు,సలాం భాషా, మురళి,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కనీస వేతనాల డైరెక్టర్ గా నియమితులైన కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని కలసిన: మోత్క లపల్లె టిడిపి నాయకులు



**శిరివెళ్ళ:– (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోనిబోయలకుంట్ల గ్రామం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీసవేతనా ల డైరెక్టర్గా నియమితులైన కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ని బుధవారం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన శిరివెళ్ళ మండలం మోత్కుల పల్లి గ్రామ టిడిపి సర్పంచ్ భూమా వేణుగోపాల్ రెడ్డి , శిరివెళ్ళ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పాలూరి శివరామి రెడ్డి , అలాగే మోత్కుపల్లి టిడిపి నాయకులు ప్రతాపరెడ్డి కలిచారు. ఈ సందరరేగా ఆయనకు పూలమాలలు వేసి అభినందనలు ,దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, శ్రీకాంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వంలో ఎంతో ప్రాధాన్యమున్న "కనీస వేతనాల శాఖ" డైరెక్టర్ పదవి లభించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, ఆయన నాయకత్వంలో ఆ శాఖ పేద మరియు కార్మిక వర్గాల సంక్షేమం కోసం మరిన్ని నూతన విధానాలు, సంస్కర ణలు చేపడతుందని నమ్మ తున్నామని పేర్కొన్నారు.అలాగే ఆయన సేవలు రాష్ట్రంలోని కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడంలో మార్గదర్శకంగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీ వాసవి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు..



**వెలుగోడు, అక్టోబర్ 01 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని అదుతేంగా అలంకరించిన పురోహితులు తిరుపతయ్య ప్రత్యేకత పూజలు జరిగాయి. పుష్పాల హారాలతో, సంప్రదాయ అలంకారాలతో సుందరంగా ముస్తాబు చేసిన అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. అమ్మవారి క ృపకు పాత్రులై సుఖశాంతులు, ఐశ్వర్యాలు కలగాలని భక్తులు ప్రార్థనలు చేశారు.శ్రీ శ్రీ శ్రీ భవానీ దేవి అలంకార దర్శనం భక్తులను ఆకట్టుకుంది.

## 2028లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం: రామచందర్ రావు

2028లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని ఆయన స్పష్టం చేశారు. కరీంనగర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతో పాటు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిందను కేంద్రంపై నెట్టడం సరికాదని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com